సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
మంగళవారం 23 డిసెంబర్ 2025
పేజీలు 13


- ఆకాశాన్ని అంటుతున్న కోళ్ల దాణా ధరలు...
- పెరుగుతున్న విద్యుత్ చార్జీలతో లబోదిబోమంటున్న యజమాన్యం
- పౌల్ట్రీ యాజమాన్యానికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు , రాయితీలను అందించాలి

**పెనుమూరు,మేజర్ న్యూస్:** అంతకంతకూ పెరుగుతున్న కోళ్ల దాణా ధరలు.. వీటికి తోడు ప్రభుత్వం నుంచి ప్రోత్సాహకాలు, రాయితీలు లేకపోవడం.. పౌల్ట్రీ రంగాన్ని కోలుకోలేని దెబ్బతీస్తున్నాయి. గుడ్ల రేట్లు పెరిగినా కోళ్ల దాణా ధరలు మూలిగే నక్కమీద తాటికాయ పడినట్లు ఉందని పౌల్ట్రీ యాజమాన్యం ఆందోళనచెందుతున్నారు. కోళ్ల దాణా ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కోళ్ల దాణా కోసం ఇతర రాష్ట్రాలైన ఒడిశా, బిహార్ వంటి రాష్ట్రాలు ఎక్కువగా దిగుమతుల మీద ఆధార పడుతున్నాను . మన ప్రాంతం నుంచి ఆ రాష్ట్రాలకు నిత్యం వందల లారీల ద్వారా ఎగుమతులు జరిగేవి. కానీ ప్రస్తుతం అక్కడి ప్రభుత్వాలు రాయితీలు పెంచాయి. దాంతో స్థానికంగా ఉత్పత్తి చేసే యూనిట్లు పెరుగుతున్నాయి. ఇది మన ఎగుమతులు తగ్గిపోవడానికి కారణమవుతోంది. అదే సమయంలో ధరల విషయంలో సమస్య ఏర్పడుతోంది. పౌల్ట్రీలో నిల్వ ఉంచడం సాధ్యం కాదు కాబట్టి ఎగుమతులకు కొత్త మార్కెట్ల వైపు చూడాలి. కానీ ధరల విషయంలో స్థిరత్వం లేకపోతే కష్టమేనని ఆందోళన చేస్తున్నారు.

వివరాలు 2లో

# కుదేలవుతున్న పౌల్ట్రీ యాజమాన్యం





## ఘనంగా పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

- విద్యార్థుల జీవితంలో క్రీడలు భాగం కావాలి తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి
- మానసిక ఒత్తిడికి క్రీడలు అద్భుత సాధన ఆర్జెడి ఎ.నిర్మల్ కుమార్

2లో..

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కౌంటర్లను పరిశీలించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి అనగాని



జిల్లా కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్

వివరాలు 4లో

## చెంగాళ్మమ్మ ఆలయంలో ఇస్రో చైర్మన్ ప్రత్యేక పూజలు



వివరాలు 8లో

## వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్యులకే పెద్దపీట



- పదిరోజుల్లో 182 గంటల దర్శన సమయంలో 164 గంటలు సామాన్యులకే కేటాయింపు
- ఈ-డిప్ లో టోకెన్లు పొందిన భక్తులందరూ నిర్దేశిత సమయంలోనే తిరుమలకు చేరుకోవాలి.
- ఏఐ టెక్నాలజీతో క్యూలైన్ల పర్యవేక్షణ

వివరాలు 8లో



### శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో రాజకీయ

## గొడవలు..

- దేవస్థానంలో కుటమి నాయకులు రాజకీయ సమావేశాలు,
- జన'సేన గ్రూపులు గొడవలు
- ఆలయ పరిపాలన భవనం వద్ద తోపులాట
- ఈవో గారూ.. స్పందించండి..

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్** శ్రీకాళహస్తీశ్వర స్వామి సాక్షిగా కూటమి అధికార పార్టీ జనసేన పార్టీ కార్యకర్లలు గొడవ పడ్డారు. ఆలయం పరిపాలన భవనం వద్ద జనసేన కార్యకర్తలు వర్గాలుగా విడిపోయి తోచులాడు కున్నారు. ఆలయం ప్రాంగణంలో ఇలా గొడవ పడటంతో అక్కడే ఉన్న ఉద్యోగులు వారిని సముదాయించి పంపారు. విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి శ్రీకాళహస్తీశ్వర స్వామి దర్శనం కోసం సోమవారం శ్రీకాళహస్తికి విచ్చేశారు. శ్రీకాళహస్తి జనసేన నేతలు, కార్యకర్తలు ఈయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేశారు. ఆ తరువాత రామ్ తాళ్లూరి ఆలయ పరిపాలన భవనంలోని ధర్మకర్తల మండలి అధ్యక్షులు కొట్టే సాయి ప్రసాద్ చాంబరుకు వెళ్లారు. ఆ సమయంలో ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్ అందుబాటులో లేరు. రామ్ తాళ్లూరి వెంట కొట్టే సాయి ప్రసాద్ వర్గం పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి సోదరుల వర్గంతో పాటు వినుత కోట వర్గానికి చెందిన వారు ఉన్నారు. అంతకు మునుపు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి అంజూరు చక్రధర్ ఈయనకు స్వాగతం పలికారు. దర్శనం అనంతరం అంజూరు చక్రధర్ వెళ్లిపోయారు. కాగా ధర్మకర్తలు మండలి ఛైర్మన్ ఛాంబరులో జనసేన పార్టీ కార్యకర్తలతో రామ్ తాళ్లూరి కొద్దిసేపు ముచ్చటించారు. ఈ సందర్భంగా జనసేన కార్యకర్తలు పరస్పరం ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకున్నారు. రామ్ తాళ్లూరి వీరి ఫిర్యాదులపై అధిష్టానంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆ తరువాత జనసేన కార్యకర్తలు ఆలయ పరిపాలన భవనం క్రిందకు వచ్చారు. పరస్పర ఫిర్యాదులపై వారి మధ్య మాటలు యుద్ధం జరిగింది. ఈ నేపథ్యంలో ఒకరికి ఒకరు తోచులాడు కున్నారు. ఇది గమనించిన ఆలయం ఉద్యోగులు వెంటనే జోక్యం చేసుకుని వారిని అక్కడ నుంచి పంపేశారు. శ్రీకాళహస్తి అధికార కూటమిలో ఉన్న జనసేన కార్యకర్తలు ఆలయం ప్రాంగణంలో ఇలా గొడవ పడటం చర్చనీయాంశంగా మారింది.

# వ్యవసాయ రంగాలలో జ్ఞాన అంతరాలు తగ్గించాలి




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** ప్రభుత్వ పరిశోధన బోధన వ్యవసాయ రంగాల మధ్య జ్ఞాన అంతరంగాలను తగ్గించాల్సిన అవసరం ఉందని హార్టికల్చర్, సెరికల్చర్ డైరెక్టర్ డాక్టర్ కే శ్రీనివాసులు పిలుపునిచ్చారు. పద్మావతి మహిళా వర్సిటీ బయోసైన్సెస్ అండ్ సెరి కల్చర్ విభాగం ఆధ్వర్యంలో స్థిరమైన "సెరికల్చర్ కోసం సాంకేతిక పరిజ్ఞానం బదిలీ" అనే అంశంపై రెండు రోజుల పాటు జరిగే జాతీయ వర్క్‌షాప్ సోమవారం విభాగాధిపతి ప్రొఫెసర్ ఎన్.విజయ కుమారి అధ్యక్షతన ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పరిశోధన, బోధన, వ్యవసాయ రంగాల మధ్య జ్ఞాన అంతరాలను తగ్గించాల్సిన అవసరాన్ని తెలిపారు. మహిళా వర్సిటీ విసి ప్రొఫెసర్ వి ఉమ, మాజీ విసి డాక్టర్ ఎస్బి దండిన్ మాట్లాడుతూ ఈఐ మెషిన్ లెర్నింగ్, నానోటెక్నాలజీ ప్రాముఖ్యతను తెలియజేస్తూ రైతులకు సాంకేతిక బదిలీలో ఉన్న సవాళ్లపై మాట్లాడారు. సెరికల్చర్ మేనేజర్ సిఎస్ రామలక్ష్మి రాష్ట్ర ప్రభుత్వం పట్టుపురుగుల పరిశ్రమలోని సవాళ్ల గురించి మాట్లాడారు. అలాగే సైంట ిస్టులు డా.ఎస్.బాలసరస్వతి, డా.ఎస్.మురళి పట్టుపురుగు వ్యాధులు, వాటి నిర్వహణపై అవగాహన కల్పించారు. అనంతరం ఉత్తమ సెరి కల్చర్ రైతులకు డాక్టర్ ఎస్.బి. దండిన్ ఫౌండేషన్ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో పురస్కారాలు ప్రశంసా పత్రాలను అంద జేశారు. ఈ కార్యక్రమంలో 200 మంది సెరికల్చర్ రైతులు, వాటాదారులు, అధికారులు, అధ్యాపకులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో రాజకీయ గొడవలు

మొదటిపేజీ తరువాయి

శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో గతంలో ఎన్నడు లేనివిధంగా రాజకీయ పార్టీలు సమావేశాలు జరపడం శివయ్య భక్తులను విస్మయానికి గురిచేసింది. ఈ పరిణామాలు వలన దేవస్థానం పరిపాలన గాడి తప్పి పరిస్థితి దాపరించింది. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, దేవస్థానం ఈవో టి బాపిరెడ్డి వెంటనే స్పందించి శ్రీకాళహస్తి రాజకీయ పార్టీలకు ఎంత వరకు అనుమతించాలో అక్కడ వరకే అనుమతించాలని శివయ్య భక్తులు కోరుతున్నారు.

## విద్యుత్ అంతరాయానికి సహకరించండి.. ట్రాన్స్కో ఇఇ

**రేణిగుంట, మేజర్‌న్యూస్** నూతనంగా నిర్మితమవుతున్న 132/33 కెవి తూకివాకం విద్యుత్ కేంద్రానికి ఇన్కమింగ్ కోసం 133 కెవి రేణిగుంట-చంద్రగిరి లైన్ దగ్గర టీఎస్పీ టవర్ నిర్మించడానికి 23,24 తేదీలలో (మంగళ,బుదు వారాలు) రెండు రోజులు పాటు పనులు జరుగుతాయని ఏపీ ట్రాన్స్కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఆపరేషన్స్) కే.శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కారణంగా అత్యవసర పరిస్థితుల్లో 132 కెవి చంద్రగిరి,132 కెవి అలిపిరి,132 కెవి తిరుమలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగవచ్చు.కావున ప్రజలు అర్థం చేసుకుని విద్యుత్ సంస్థకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఏపీఆర్ఎస్ఏ శ్రీకాళహస్తి డివిజన్ యూనిట్ సంయుక్త కార్యదర్శిగా బి. నారాయణస్వామి



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** ఏపీ ఆర్ ఎస్ ఏ శ్రీకాళహస్తి డివిజన్ పరిధిలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో తొట్టంబేడు మండల రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న బి. నారాయణస్వామిని సంయుక్త కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందరరేగా నారాయణస్వామి మాట్లాడుతూ ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా తాము ముందుండి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని అన్నారు. తమకు ఈ అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యాలయంలో తమతోటి అధికారులు ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందరరేగా ప్రముఖులు ఆధ్వర్యంలో పాత్రికేయులు నారాయణస్వామికి దృశ్యాలువ కప్పి, పూలమాలవేసి ఘనంగా సత్కరించారు.

## పరిశ్రమల స్థాపనలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి



**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గంలో పరిశ్రమల అభివృద్ధి పురోగతిపై సమీక్షించేందుకు ఏపీఐఐసీ మేనేజింగ్ డైరెక్టర్ అభిషేక్ కిషోర్ (ఐఏఎస్) కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కడ) కార్యాలయాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందరరేగా కుప్పంలో ఏర్పాటు అవుతున్న పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, భూముల కేటాయింపు, విద్యుత్, నీటి సరఫరా వంటి అంశాలపై విస్తృతంగా సమీక్షించారు.పరిశ్రమల స్థాపనలో ఎదురయ్యే సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. ఈ సమీక్ష సమావేశంలో కడ ప్రోజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్,ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పి.ఎస్. మునిరత్నం, పిఎంకే ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు,ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రేమ్ కుమార్, ఆర్డీఓ శ్రీనివాసులు , జెడ్ఎం ఇండస్ట్రీస్ ప్రతినిధులు, కడ అడ్వైజరీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ఏపీఐఐసీ మేనేజింగ్ డైరెక్టర్ అభిషేక్ కిషోర్, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, (కడ అడ్వైజరీ కమిటీ చైర్మన్)ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ తో కలిసి పరిశ్రమల శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఏపీఐఐసీ పరిధిలోని పరిశ్రమల ప్రాంతాన్ని సందర్శించారు. అక్కడ కొనసాగుతున్న పరిశ్రమల సివిల్ పనుల పురోగతిని పరిశీలించి, పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.

## భక్తిశ్రద్ధలతో అష్టలక్ష్ముల మహా యజ్ఞం



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రామాపురం సమీపంలోని శ్రీ బ్రహ్మర్షి గురువానంద గురూజీ ఆశ్రమంలో జరుగుతున్న అష్టలక్ష్మీ మహా యజ్ఞాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే సోమవారం అష్టలక్ష్మిలను రామచంద్రపురం ఎస్ టి కాలనీ మిట్టూరు గ్రామాల్లో ఊరేగించారు గ్రామంలో మహిళలు అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి హరుతలిచ్చి మొక్కులుతీర్చుకున్నారు అనంతరం ఆలయ వ్యవస్థాపకులు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** పద్మావతి మహిళ వర్సిటీ, డిపార్ట్మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ విభాగ్యపతి డాక్టర్ ఎం శివ పార్వతి హాజరై గణిత దినోత్సవం ప్రాముఖ్యతను విశిష్టతను విద్యార్థులకు వివరించారు. గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ గురించి ఆమె క్లుప్తంగా చర్చించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ జీవిత గాథను కళ్లకు కట్టినట్టు అద్భుతమైన ప్రసంగాలు, పాటలు నాటిక ద్వారా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డా.బి.విశాలి, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్, డా.కె.మంజుల, డా.పి.డి.సెల్వీ, డా.ఎ.శోభా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై మహిళలకు శిక్షణ

**తడ, మేజర్ న్యూస్:** ప్రక ృతి వ్యవసాయ శాఖ వెలుగు మండల సమైక్య సమన్వయంతోనే ప్రక ృతి వ్యవసాయం ముందుకు సాగుతుందని ఏపిఎం రాజారెడ్డి, పేర్కొన్నారు మహిళా సమైక్య సభ్యులు ప్రక ృతి వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలని ప్రక ృతి వ్యవసాయంలో పండించిన ఆహారం తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని తెలియజేశారు ప్రక ృతి వ్యవసాయ సిబ్బంది సబీనా, సత్యనారాయణ, ప్రక ృతి వ్యవసాయంలో అనుసరించవలసిన పద్ధతులు రాజీలేని సూత్రాల గురించి మహిళ సమైక్య సభ్యులకు వివరించారు ప్రతి మహిళా సభ్యురాలు తమ పొలంలో కూరగాయలు ఆకుకూరలు వరి ప్రక ృతి వ్యవసాయంలో సాగు చేసుకోవాలని సంపూర ఆరోగ్యం పొందాలని సూచనలు సలహాలు అందజేశారు.




## బి'సర్టిఫికెట్స్ పొందిన విద్యార్థులకు అభినందన

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** పద్మావతి మహిళా జూనియర్ కళాశాలకు చెందిన 2023-25 బ్యాచ్ కు చెందిన 77 మంది ఐదవ ఆంధ్ర మహిళా బెటాలియన్ విద్యార్థినులు విద్యతోపాటు ఎన్ సి సి శిక్షణతో బి సర్టిఫికెట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వారిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి భువనేశ్వరి అభినందించారు. ఎన్ సి సి లో అర్హత సాధించిన వారిని కల్నల్ అజయ్ వాధ్వా భూపతి, ఎన్, కె జహచేత బి సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ భవిష్యత్తులో భారతదేశ రక్షణలో మీ వంతు పాత్రను పోషించడానికి చక్కని అవకాశమన్నారు. బిఎస్ఎఫ్, సిఐ ఎస్ఎఫ్, సిఆర్పిఎఫ్, ఎస్ ఎస్ బి మొదలైన వాటిల్లో బోనస్ మార్కులను పొందగలుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి ఇన్చార్జ్ అధ్యాపకురాలు డా.శిరీష పాల్గొన్నారు.



# క్రీడలతో ఉపాధ్యాయులకు ఉత్సాహం

**- విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహణ**

**- ఫైనల్‌లో గూడూరు డివిజన్ ఘన విజయం**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఉపాధ్యాయుల్లో క్రీడా సూర్తి, శారీరక ఆరోగ్యం, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో తిరుపతి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉపాధ్యాయులు క్రీడా పోటీలలో భాగంగా జరిగిన క్రికెట్ పోటీలు అత్యంత ఉత్సాహభరితంగా, ఉత్కంఠభరితంగా సాగాయి. జిల్లాలోని వివిధ డివిజన్లకు చెందిన ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడా పోటీలను విజయవంతం చేశారు. ఈ క్రికెట్ పోటీల్లో ఫైనల్ లో గూడూరు డివిజన్ జట్టు అదుతేమైన ఆటతీరుతో విజేతగా నిలవగా చివరి వరకు గట్టిపోటీ ఇచ్చిన శ్రీకాళహస్తి డివిజన్ జట్టు రన్నర్- అప్‌గా నిలిచింది. విజేతలకు బహుమతులు ప్రదాన కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ కె.వి.ఎన్. కుమార్, బీజేపీ నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ముఖ్య అతిథిగా హాజరై, విజేతగా నిలిచిన గూడూరు డివిజన్ జట్టుకు, రన్నర్-అప్‌గా నిలిచిన శ్రీకాళహస్తి డివిజన్ జట్టుకు బహుమతులు అందజేశారు.

## రామానుజన్ స్ఫూర్తితో విద్యార్థులు రాణించాలి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్** రామానుజన్ గణిత శాస్త్ర మేధో కృషి ఫలితం అంతర్ విభాగీయ పరిశోధనలలో ప్రాథమిక సంతరించుకుందని, అంతటి మహనీయుని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని ప్రాచీన ఆధునిక గణిత శాస్త్రం నుంచి కొత్త ప్రయోగాలకు దారితీయాలని ప్రిన్సిపాల్ సి. ప్రకాష్ బాబు తెలిపారు. శ్రీవేంకటేశ్వర జూనియర్ కళాశాలలో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా జాతీయ గణితశాస్త్ర దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల గణిత అధ్యాపకులు కె.సోమశేఖర్, సి.రేవతి, ఎస్.మహేశ్వరీలను సన్మానించారు. అధ్యాపకులు డా.వి.ప్రసన్న లక్ష్మీ, ఏ.కె. బాలాజి, చంద్రికా భాయి, ఎమ్.యశోద, డా. సి.వాసుదేవులు నాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయవంతంగా పల్స్ పోలియో



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** డిసెంబర్ 21 నుండి 22వ తేదీ వరకు జరిగిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైనట్లు మండలం పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కృష్ణ చైతన్య తెలిపారు. మండలంలోని 0.5 సంవత్సరంలోపు 4237 మంది పిల్లలకు 32 పల్స్ పోలియో కేంద్రాలు, మూడు రూట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండలంలో నూటికి నూరు శాతం పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా ముగిసిందన్నారు. సోమవారం ఆళ్ళమడుగులో జరుగుతున్న పల్స్ పోలియో కేంద్రాన్ని తనిఖీ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రూట్ సూపర్వైజర్ పట్టు బాలకృష్ణారెడ్డి, ఏఎన్ఎం శిరీష, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ గణిత దినోత్సవం వేడుక



**చిల్లకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని పాలిచర్లవారిపాళెం ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. గణిత దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులు గణిత ప్రాజెక్టులను ఆసక్తికరంగా తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల సందర్శించిన డిప్యూటీ డిఇఒ సనత్ కుమార్ మాట్లాడుతూ గణితం పట్ల ఆసక్తి కలిగించే ఇటువంటి ప్రదర్శన ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. పదో తరగతి విద్యార్థులకు వంద రోజుల కార్యక్రమంపై తగిన సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి అనసూయ, ఎస్ చంద్రశేఖర్, శ్రీనివాసులు, మధు, ప్రజేంద్ర రెడ్డి, లీల, నాగభూషణమ్మ, విద్యుల్లత, లావణ్య, రవీంద్ర, కామేశ్వరి, డివి రమణయ్య, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మకాయల మార్కెట్‌ను సందర్శించిన ఏడీ



**గూడూరు, మేజర్‌న్యూస్:** రైతులకు మెరుగైన సౌకర్యాలు క్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని వ్యవసాయ శాఖ ఎడి సురేంద్రబాబు పేర్కొన్నారు. సోమవారం ఉదయం గూడూరు లెమన్ మార్కెట్ నందు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఎఎంసి అధికారులు కార్యదర్శి జగదీష్ బాబు ఎఎంసి డైరెక్టర్ సునీల్ మరియు మల్లికార్జున్ మార్కెట్ నందు పర్యటించారు. ఈ సందర్భంగా మార్కెట్ ప్రెసిడెంట్ సిద్ధారెడ్డిని కలిసి ఇటీవల నిమ్మ ధరలు తగ్గినందు వల్ల ప్రభుత్వం ఆదుకోవాలనే ఉద్దేశంతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో కొంత మేర ప్రభుత్వం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇదే క్రమంలో సిద్ధారెడ్డి మాట్లాడుతూ మార్కెట్ నందు అసోసియేషన్ కూడా తమ వంతు పాలుపంచుకొని కొద్ది రోజులుగా కెజి 10 రూపాయలు తగ్గ కుండా చూస్తున్నాం అని అధికారులకు తెలియజేసారు. ఉత్తరాదిన చలి తీవ్రత, ఒకే సమయంలో అన్ని రాష్ట్రాల లో నిమ్మ సాగు పెరగడం, అధిక దిగుబడి రావడం వల్ల ఈ పరిస్థితి వచ్చింది అని అధికారులకు అయన తెలియజేసారు.

## గూడూరును నెల్లూరు జిల్లాలో కలపాలి



**కోట, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ నాయకులు కోట తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. గూడూరు జిల్లా చేయాలి లేదా గూడూరు నెల్లూరు జిల్లాలో కలపాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. గతంలో గూడూరు నెల్లూరు జిల్లాలో కలుపుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ బాబు, గూడూరు నియోజకవర్గ ప్రజలకు శాసన సభ్యుడు పశు సునీల్ కుమార్ కు హామీ ఇచ్చారన్నారు. వారు ఇచ్చిన హామీని వెంటనే నిలబెట్టుకోవాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు తాసిల్దార్‌కు బిజెపి నాయకులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీజేపీ నాయకులు దువ్వూరు గిరిధర్ రెడ్డి, పేర్నాటి ఆనంద్ రెడ్డి, పాదర్తి కోటారెడ్డి, పనబాక కోటేశ్వరరావు, సత్తెన అంబరీష, డాక్టర్ రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## రెండు పంచాయతీ లలో చేపల చెరువులు వేలం



**ఖైరెడ్డిపల్లి మేజర్‌న్యూస్:** రెండు పంచాయతీల్లో చేపల చెరువులకు సోమవారం వేలం పాట నిర్వహించారు. మండలంలోని ఆలపల్లి పంచాయతీకి 46500 రూపాయలు, గొల్లభీమనపల్లి పంచాయతీకి 1, 87,000 రూపాయలు చేపల చెరువుల వేలం ద్వారా మొత్తం 2,33,500 రూపాయలు ఆదాయం వచ్చినట్లు పంచాయతీ కార్యదర్శిలు చంద్రశేఖర్, రవికుమార్ లు తెలిపారు. ఈ కార్యక్రమం డిప్యూటీ యం డి ఒ, సర్పంచ్ లు ప్రజలు పాల్గొన్నారు.

## పక్ష వాతం వ్యాధిగ్రస్తుని విచారించిన అధికారులు



**వాకాడు, మేజర్‌న్యూస్:** పక్ష వాతం వ్యాధితో బాధపడుతున్న వాకాడు కు చెందిన షేక్ బాబు సోమవారం గ్రీవెన్స్‌లో కుటుంబ సభ్యుల సహకారంతో ఎంపీడీవో సాయిప్రసాద్, తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ కు పెన్షన్ కొరకు దరఖాస్తు చేశారు. దరఖాస్తు మేరకు వాకాడు లో మల్లెపూల సెంటర్ కాలనీ లో నివసిస్తున్న షేక్ బాబు కథ కొంతకాలంగా పక్షవాతం వ్యాధితో బాధపడు తున్నారని కుటుంబ సభ్యులు దరఖాస్తు మేరకు ఎంపీడీవో సాయిప్రసాద్, తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ లు కలిసి విచారించి పరిశీలించారు, పెరాల్పిస్తో బాధపడుతున్న బాబుకు స్లాట్ అధికారులు బుక్ చేశారు, మెడికల్ సర్టిఫికెట్ వచ్చిన వెంటనే పెన్షన్ మంజూరుకు ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు.

# అభివృద్ధిని అడ్డుకోవద్దు.. మా నోట్లో మట్టి కొట్టొద్దు

**- పరిశ్రమలు రాకుండా కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్న వైఎస్ జగన్**
**- రాజకీయ లబ్ధి కోసం యువత జీవితాలతో ఆడుకోవద్దని విద్యార్థులు నిరసన**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గత ప్రభుత్వం హయాంలో నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధిని అడ్డుకొని నేడు రాజకీయ లబ్ధి కోసం ఐటీ పరిశ్రమలు రాష్ట్రంలోకి రాకుండా కోర్టులో కేసులు వేసి అభివృద్ధిని అడ్డుకొని మా నోట్లో మట్టి కొట్టొద్దు జగన్ అని తెలుగు యువత, నిరుద్యోగ యువత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎంఆర్ పల్లి కూడలిలో వైఎస్ఆర్సిపి ఐటీ కంపెనీలు, ఇతర పరిశ్రమలు రాకపట్ల అనుసరిస్తున్న విధానాలను ఎండగడుతూ నిరుద్యోగ విద్యార్థి, యువత సంయుక్తంగా తానికొండ రంజిత్ నాయుడు ఆధ్వర్యంలో ప్లకార్డులతో సోమవారం తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం దోపిడీకి గురైందని, అన్యాయాలతో నవ్యాంధ్ర అభివృద్ధి దెబ్బతీశారని, తద్వారా నిరుద్యోగం రాష్ట్రంలో విలయతాండవం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో దోపిడీదారులను అడ్డుకుంటూ నేర చరిత్ర తగ్గిస్తూ విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ అనేక ఐటీ సంస్థలు, పరిశ్రమలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. కానీ ఐటీ సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు వస్తుంటే వాటిని అడ్డుకునేందుకు వైసిపి హైకోర్టులో కేసులు వేయడం చాలా దారుణమన్నారు. పరిశ్రమలు ఐటీ సంస్థల ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతుందన్నారు. అయితే వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ప్రమేయంతో పరిశ్రమలు రాకుండా హైకోర్టులో అడ్డుకోవడం అనేది కచ్చితంగా నిరుద్యోగ యువత, విద్యార్థి పొట్ట కొట్టడమేనని తీవ్రంగా ఆక్షేపించారు. దీనికి వైఎస్ఆర్సిపి ప్రజల నుంచి కచ్చితంగా పర్యావసనాలు, తీవ్ర ప్రతిఘటన ఎదుర్కొంటుందన్నారు. నిరుద్యోగులమైన తాము ఖచ్చితంగా జగన్ కు బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత, వెంకటేష్, కుసుమ, మధు, నాగార్జున, హర్ష, పవన్ రాయల్, భరత్, భారీగా నిరుద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎ-5లో యాజమాన్యం క్రీడల నిర్వహణతో నూతన ఒరవడి : ఎమ్మెల్యే పాశం

**గూడూరు, మేజర్‌న్యూస్:** 16వ నంబర్ జాతీయ రహదారిపై హోటల్ నిర్వహిస్తున్న ఎ-5 యాజమాన్యం క్రీడల నిర్వహణకు చర్యలు చేపట్టడం శుభ పరిణామని ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం ఎ-5 హోటల్‌లో జాతీయ స్థాయి టెన్నిస్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో అతిథిలకు మెరుగైన సౌకర్యాలతో ఏర్పాటు చేసిన ఎ-5 హోటల్ ఎంతో ప్రాముఖ్యం పొందిందన్నారు. ఈ ప్రాంతంలో పర్యటించే ముఖ్యమైన అతిథులకు కేరాఫ్‌గా ఉన్న ఎ-5 హోటల్ నేడు క్రీడలకు నిలయంగా మారుతుండడంతో జాతీయ



స్థాయి ప్రాధాన్యత సంతరించుకోనుందన్నారు. క్రీడల నిర్వహణకు ఎ-5 హోటల్ ఎంతో అనువుగా ఉందని, జాతీయ స్థాయిలో టెన్నిస్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ఆలిండియా టెన్నిస్ అసోసియేషన్ అధ్వర్యంలో జాతీయ స్థాయిలో మహిళా టెన్నిస్ పోటీలు మొదలయ్యాయి. ఎ-5 హోటల్ ఆహ్లాదకర వాతావరణంలో ఉందన్నారు. ఇక్కడ జాతీయస్థాయిలో క్రీడా పోటీలు నిర్వహించేందుకు ఎంతో అనువుగా ఉందని, హోటల్ అధినేత బద్రి గిరిని అభినందిస్తున్నామని తెలిపారు. క్రీడల్లో క్రీడాకారిణిలు రాణించాలని, గెలుపోటములు సహజమని ఈ సందర్భంగా క్రీడాకారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో హోటల్ అధినేత బద్రి గిరి, సుప్రభ, దాతలు డాక్టర్లు జనార్దన్ రెడ్డి, రోహిణి, కనుమూరు హరిచంద్రా రెడ్డి, వైకాపా సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, రామచంద్రారావు (ఆడిటర్) టిడిపి నాయకులు అబ్దుల్ రహీమ్, బిల్లు చెంచురామయ్య, గుండాల లీలావతి, వెదనపర్తి భాస్కర్‌రెడ్డి, మస్తాన్‌నాయుడు, చంద్రమౌళి నాయుడు, బత్తిన పప్పుయాదవ్ (ప్రణీత్) దువ్వూరు మధుసూదన్‌రెడ్డి విజయశేఖర్‌రెడ్డి ఎన్ చిరంజీవి, ప్రవీణ్ రెడ్డి, కీరవాణి, కోదండ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తా

**- ఏపీ ఎన్జీవో శ్రీకాళహస్తి తాలూకా అధ్యక్షుడు చెంచురత్నం యాదవ్**



**తొట్టంబేడు, మేజర్ న్యూస్:** ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా ముందుండి పరిష్కరిస్తానని ఏపీ ఎన్జీవో శ్రీకాళహస్తి తాలూకా అధ్యక్షుడు చెంచురత్నం యాదవ్ అన్నారు. నూతనంగా అధ్యక్షులు గా ఎన్నికైన చెంచురత్నం యాదవ్ ను తొట్టంబేడు మండలం తంగేళ్లపాలెం సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ ముదిరాజ్, తొట్టంబేడు మండల టిడిపి ప్రధానకార్యదర్శిల ఆధ్వర్యంలో సోమవారం ఆయన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. చెంచురత్నం యాదవ్ మాట్లాడుతూ ఉద్యోగులకు ఎటువంటి సమస్యలు వచ్చిన తాము ముందుండి పరిష్కరిస్తామని అన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అధికారులకు తమ ఎన్జీవో సభ్యులకు ఎటువంటి సమస్యలు ఎదురైన, వెను వెంటనే వాటిని పరిష్కరించి ఉద్యోగులకు న్యాయం జరిగే విధంగా కార్యాచరణ చేపడతానన్నారు.

## 28న మాథమెటిక్స్ టాలెంట్ పరీక్ష




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకుని ఈనెల 28న గణిత ప్రతిభా పరీక్షను వరదరాజనగర్, జీవకోనలోని విశ్వం స్కూల్లో మాథమెటిక్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ గణిత ప్రతిభా పరీక్షకు సంబంధించిన పోస్టర్ ను వరదరాజనగర్‌లోని విశ్వం స్కూల్లో విశ్వం విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్ రెడ్డి, అప్పుస్వామి నాయకులు బి.రవీంద్ర రెడ్డి, డి.జి. రఘు నారాయణ రావు, ఎస్.ఎం.బాషా, టి. రామకృష్ణ రెడ్డి, టి.మహేష్ సోమవారం ఆవిష్కరించారు.

## తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు



**గంగాధర నెల్లూరు, మేజర్ న్యూస్:** రెవెన్యూ అధికారులపై వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని తాసిల్దార్ శ్రీనివాసులు అన్నారు ఆయన సోమవారం నాడు మాట్లాడుతూ గత కొద్దిరోజులుగా తూగుండ్రం రెవిన్యూ లెక్క దాఖలలో సుమారు 150 ఎకరాలు వల్లభ డైరీ వారు కొనుగోలు చేశారని రెవెన్యూఅధికారులు రాజకీయ నాయకులతో కుమ్మక్కై రైతులకు అన్యాయం చేశారని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అసలు వల్లభ డైరీ పేరిట ఎటువంటి భూముల కొనుగోలు జరగలేదని రైతులు కూడా ఇంతవరకు ఎటువంటి ఫిర్యాదు చేయలేదని అలా ఎక్కడైనా జరుగుంటే నిరూపించాలి అని అన్నారు ఇలా రెవెన్యూ అధికారులపై తప్పుడు ప్రచారాలు చేయడం సమంజసం కాదు అని ఆయన అన్నారు.

## డా: వై.ప్రవీణ్ ను సన్మానించిన తిరుపతి ఫిలిం సొసైటీ



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** సోమవారం తిరుపతి ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో ఇటీవల సకల కళా వల్లభ అవార్డు గ్రహీత డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఫిలిం సొసైటీ చైర్మన్ ఎం. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ అందరూ ఏదో ఒక కళలో నిష్ణాతులై ఉంటారని, కానీ అన్ని కళలలో రాణించడం ప్రవీణ్ ప్రత్యేకత అని అన్నారు. ఫిలిం సొసైటీ అధ్యక్షుడు వైయస్.బాబు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఆయనను వెన్నంటే గమనిస్తున్నానని ఆయన ప్రభుత్వ రంగం, విద్యారంగం, సినీ రంగం, క్రీడారంగం, సాంస్కృతిక రంగం, సేవారంగం, ఆధ్యాత్మిక రంగం, వ్యాపార రంగం, వైద్యరంగం, వ్యవసాయ రంగం లాంటి పలు రంగాలలో ఆయన ముద్రని వేశారని, ప్రతి రంగంలో ఆయనకంటూ ఒక స్థానం సంపాదించుకున్నారని అన్నారు. ఫిలిమ్ సొసైటీ ప్రధాన కార్యదర్శి సి ఆర్కే శేషగిరిరావు మాట్లాడుతూ దాతృత్వం కలిగిన మంచి మనిషి, అందరికీ సహాయం చేసే గుణం కలిగిన వారు అని అన్నారు. కోశాధికారి యు. ప్రసాద్ రావు మాట్లాడుతూ ఎంత ఎదిగినా ఒదిగే గ్గుణం కలిగిన వ్యక్తి డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ అని కొనియాడారు.

# ఘనంగా పాలిటెక్నిక్ స్పోర్ట్స్ మీట్ ప్రారంభం

**విద్యార్థుల జీవితంలో క్రీడలు భాగం కావాలి**
**తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి**
**మానసిక ఒత్తిడికి క్రీడలు అద్భుత సాధన**
**ఆర్జెడి ఎ.నిర్మల్ కుమార్**



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఏపీ సాంకేతిక విద్యా శాఖ ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు తలపెట్టిన 28వ రీజనల్ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ పద్మావతి, ఎస్వీపాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, ఆర్జెడి ఏ.నిర్మల్ కుమార్, టిటిడి ఏఈవోఓ రామ్ కుమార్, ఎడిపై స్కూల్ డైరెక్టర్ ప్రణీత్, డిప్యూటీ సెక్రటరీ ఏపీ ఎస్బిటిఈటి వెంకట సుబ్బారావు, తితిదే సూపరింటెంట్ శివకుమార్ పాల్గొని జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులచే గౌరవ వందనం స్వీకరించారు. తుడాచైర్మన్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో క్రీడలు భాగం కావాలని, తద్వారా వారిలో క్రమశిక్షణ ఆత్మవిశ్వాసం పెరిగి జట్టు గెలుపుకు తోడ్పడుతుందని తెలిపారు. గెలుపు-ఓటమి కంటే క్రీడా స్ఫూర్తి ముఖ్యమైనదని, క్రీడల్లోపాల్గొనే విద్యార్థి జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటారన్నారు. తను పాలిటెక్నిక్ విద్యార్థి అని, కుప్పం పాలిటెక్నిక్ కాలేజీలో చదువుకునే సమయంలో క్రీడలలోపాల్గొని, విద్యార్థి సంఘంనాయకుడుగా వ్యవహరించాలన్నారు. తనపై నమ్మకంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అతి చిన్న వయసులోనే జిల్లాప్రధాన కార్యదర్శిగా నియమించారన్నారు. ప్రతి విద్యార్థి కూడా చదువుతోపాటు, క్రీడలలో రాణిస్తూ భవిష్యత్తులో విజయ పరంపర కొనసాగించాలని పిలుపునిచ్చారు. సాంకేతిక విద్యాశాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ ఏ.నిర్మల్‌కుమార్ మాట్లాడుతూ నేటి సాంకేతిక యుగంలో విద్యార్థులు మానసిక ఒత్తిడిని అధిగ మించడానికి క్రీడలు ఒక అద్భుతమైన సాధన అన్నారు. ప్రతి క్రీడాకారుడు అత్యున్నత క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని దిశా నిర్దేశం చేశారు. ఏఈవోఓ రామ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత భవిష్యత్తుకు క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. ఎడిపై స్కూల్ డైరెక్టర్ ప్రణీత్ పెనుమాదు మాట్లాడుతూ విద్యార్థులు స్వీయ క్రమశిక్షణతో మీ విజయానికి బాటలు వేసుకోవాలని, కొన్నిసార్లు వైఫల్యం చెందిన దృఢ సంకల్పంతో ముందుకు సాగుతూ విజయం వైపు అడుగులు వేయాలన్నారు.

**హెూరాహెూరీగా తలపడ్డ క్రీడాకారులు...** పద్మావతి, ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాలల సంయుక్త ఆధ్వర్యంలో తలపెట్టిన రీజనల్ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ తొలిరోజు సోమవారం నిర్వహించిన క్రీడల్లో క్రీడాకారులు హెూరాహెూరీగా తలపడ్డారు. ఇందులో మొదటి రోజు తమ్ముడు చిత్తూరు జిల్లాలోని 16పాలిటెక్నిక్ కళాశాలలో నుంచి సుమారు 500మంది క్రీడాకారులు పాల్గొన్నారు. నిర్వహించిన షార్ట్ పుట్లో విద్యానికేతనకు చెందిన జి.గణేష్ విన్నర్‌గా, ఎస్వీ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన విగ్నేష్, రాజ్ కుమార్ రన్నర్స్‌గా నిలిచారు. డిస్కస్ త్రోలో విద్యానికేతన్ స్కూల్ చెందిన జి.గణేష్ విన్నర్గా, చంద్రగిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన జి.యశ్వంత్, ఎస్వీ పాలిటెక్నిక్‌కు చెందిన పి.అభిచంద్ర రన్నర్స్‌గా నిలిచారు. టేబుల్ టెన్నిస్ (సింగిల్స్)లో ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలపు చెందిన సి.కేతన్ విన్నర్‌గా, చంద్రగిరి కళాశాలకు చెందిన టి.కళ్యాణ్, పిల్లారిపట్టు



కళాశాలకు చెందిన ఏ.రోహిత్ రన్నర్‌గా నిలిచారు. టేబుల్ టెన్నిస్: (డబుల్స్)లో తిరుపతి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన సి.కేతన్, హెచ్ అహ్మద్ అసదుల్లా, ఏ రోహిత్, కె.రూపేష్ రన్నర్‌గా నిలిచారు. చెస్‌లో కుప్పం పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన వి.హరీష్ విన్నర్గా, మదనపల్లి చెందిన వేణుతేజ, బి.సంతోష్ రన్నర్‌గా నిలిచారు. బాల్ బ్యాట్మింటన్‌లో పుప్పానికి చెందిన క్రీడాకారులు విన్నర్‌గా, రన్నర్‌గా నిలిచారు. క్రీడాకారులను కళాశాల ప్రిన్సిపల్ అభినందించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ పద్మావతమ్మ అతిథులను ఘనంగా సత్కరించి జ్ఞాపకను అందజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి, ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. ద్వారకనాథ రెడ్డి, సత్యవేడు, నగరి, కలికిరి రాజంపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాళ్ళు, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ నాగేశ్వరరావు, ఎస్వీ పాలిటెక్నిక్ ఇంచార్జి ఫిజికల్ డైరెక్టర్ కె.రాజీవ్, వ్యాయామ ఉపాధ్యాయులు, అధ్యాపక బృందం విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తి డివిజన్ అధ్యక్షులుగా శ్యాంప్రసాద్

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** రేణిగుంట డిప్యూటీ తహసిల్దార్ శ్రీ కాళహస్తి డివిజన్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని జి.చంగల్‌రాయలు వీఆర్వో అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఒక ప్రకటనలో తెలియజేశారు. సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగినది. ఆయనకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## తిరుచానూరు శ్రీనివాస ఆలయానికి వెండి కాసుల హారం విరాళం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరులోని టిటిడి అనుబంధ ఆలయమైన శ్రీ శ్రీనివాస ఆలయానికి తిరుచానూరుకు చెందిన డి.సాంబశివరావు 600 గ్రాముల వెండి కాసుల హారాన్ని సోమవారం విరాళంగా అందించారు. ఈ మేరకు వెండి కాసుల హారాన్ని టిటిడి అర్చకులుబాబు స్వామి, అధికారులు ముని చెంగల్ రాయులు, ప్రసాదలకు దాత అందజేశారు. అనంతరం దాతకు స్వామి వారి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలను అందించారు.



## ప్రజాసమస్యల పరిష్కార వేదిక కౌంటర్లను పరిశీలించిన జిల్లా ఇంచార్జ్ మంత్రి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల ప్రజావేదికకు అధిక ప్రాధాన్యత వస్తుందని, అర్జీదారుల సమస్యలను వేగవంతంగా పరిష్కారం చూపాలని స్టాంప్స్, అండ్ రిజిస్ట్రేషన్ శాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం జిల్లా పర్యటన నిమిత్తం జిల్లా కలెక్టర్ కార్యాలయానికి విచ్చేసిన స్టాంప్స్, అండ్ రిజిస్ట్రేషన్ శాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు సాదర స్వాగతం పలికారు జిల్లా కలెక్టర్



ఇన్చార్జి మంత్రివర్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్న అర్జీదారులు సమస్యలకు వేగవంతంగా పరిష్కారం చూపాలని తెలిపారు. అర్జీదారులు మంత్రికి తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వయంగా అందజేయడం జరిగింది. మంత్రి అర్జీదారుల సమస్యలను సావధానంగా విని పరిష్కారం చూపుతానని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కౌంటర్లను జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులుతో కలిసి పరిశీలించారు. కౌంటర్ నందు అర్జీదారుల రసీదులను ఆన్లైన్ ద్వారా నమోదు చేస్తున్న సిబ్బందిని వెబ్సైట్ నందు నమోదు చేసే విధానంను గురించి అడిగి తెలుసు కున్నారు. ఆన్లైన్ నందు నమోదు చేసే సిబ్బంది అర్జీదారుల దరఖాస్తులను జాగ్రత్తగా వెబ్సైటు నందు నమోదు చేయాలని తెలిపారు.

## పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 412అర్జీలు**
**జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చిన అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)లో జిల్లా కలెక్టర్ అర్జీదారులకు గౌరవ ప్రదంగా వచ్చికి ఏర్పాటు చేసి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారికి త్రాగునీటి సౌకర్యం మెడికల్ క్యాంపు ఏర్పాటు, గ్రామాల నుండి వచ్చే వారికి కావలసిన సదుపాయాలను కల్పించి వారి సమస్యలను అర్జీలు స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన 412 అర్జీలకు వేగవంతంగా పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం చూపరాదని, అర్జీదారులు సంతృప్తి పొందేలా పరిష్కారం చూపాలని తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి, రోజ్ మాండ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బందికి రసీదులు అందించారు.



## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వద్దు: కలెక్టర్



**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశం మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ఆయా మండలాల నుంచి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో అసిస్టెంట్‌కలెక్టర్ నరేంద్రపాడేల్, డిఆర్ఓ మోహన్‌కుమార్, చిత్తూరు ఆర్డీఓ శ్రీనివాసులు, డిప్యూటీ కలెక్టర్ విజయలక్ష్మి, డిప్యూటీ కలెక్టర్ కరుణకుమారి, కలెక్టరేట్ ఏఓ వాసు దేవన్, వివిధశాఖల జిల్లాధికారులు పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీలను నాణ్యతగా పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలకు సంబంధించిన ఆడిట్‌ను జిల్లా అధికారులు ప్రాధాన్యతగా పూర్తి చేయాలని, ఇందులో నాణ్యత బాగుండాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.



## కుదేలవుతున్న పౌల్ట్రీ యాజమాన్యం

(మొదటిపేజీ తరువాయి)

ముఖ్యంగా సోయా చెక్క టన్నుకు రూ.45వేలు పలుకుతోంది. గత 2నెలలుగా కోడిమాంసం కిలో ధర రూ.230 నుంచి రూ.270కి చేరింది. ఇంత ధర పెరిగినా ఏమీ మిగలడం లేదని కోళ్ల పెంపకం దారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిత్తూరు జిల్లాలోని చిత్తూరు, తిరుపతి, మదనపల్లె డివిజన్లలో 27లేయర్ యూనిట్లు, 98 బ్రాయిలర్ యూనిట్లను పైచిలుకు ఉన్నట్లు సర్వే చెప్తున్నాయి.

**ఆకాశాన్నంటిన సోయా దాణా ధరలు కోళ్ల పెంపకందారులను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి...** కోళ్లకు, రొయ్యల(ఆక్వా)కు దాణాలో ప్రొటీన్‌గా వాడే సోయాచెక్క ధరలు పెరిగి పోవడమే ఇందుకు ప్రధాన కారణం. సోయా చిక్కుడు గింజలను మిల్లుల్లో గాను గాడితే నూనె ఉత్పత్తి తర్వాత మిగిలే వ్యర్థాన్ని సోయాచెక్కగా పిలుస్తారు. దీనిని తవుడు లేదా మొక్కజొన్నలతో కలిపి దాణాగా కోళ్లు, రొయ్యల కు వేస్తారు. వాటి బరువు పెరగడానికి అవసరమైన ప్రొటీన్లు ఇందులో అధికంగా ఉంటాయని దాణాలో దీనిని 30శాతం కలుపుతారు. గతేడాది టన్ను చెక్క ఇప్పుడు రూ.45వేలకు పెరగడంతో ఆక్వా, కోళ్ల పరిశ్రమలపై ఆర్థికభారం పడింది. కోళ్లమేతకు వినియోగించే మొక్కజొన్న టన్ను ధర డిసెంబరులో రూ.20వేలు ఉంది. ప్రస్తుతం రూ.25 వేలకు చేరింది. నూకల ధర టన్ను రూ.20వేలు ఉండగా ప్రస్తుతం రూ.25వేలకు చేరింది. సోయా ధర రూ.40వేలు నుండి రూ.45వేలకు చేరింది. తవుడు రూ.17వేలు నుండి రూ.20వేలకు చేరింది. దీంతో ఉన్న కోళ్లను మేపలేక, పెరిగిన మేత ధరలు తట్టుకోలేక పౌల్ట్రీ రైతులు ఇబ్బందులు పడుతున్నారు. లేయర్ కోడి పిల్లల ధరలు జాతి, వయస్సు, పరిమాణం, సరఫరాదారును బట్టి మారుతూ ఉంటాయి, అయితే సాధారణంగా రోజుపిల్ల లేయర్ పిల్ల ధర రూ.40నుండి



రూ.50 వరకు ఉంటుంది. సగటున 10 వేల కోళ్లు పెంచితే 6.7వేల గుడ్లు వస్తాయి. చలికాలంలో ఎక్కువగా, వేసవిలో తక్కువగా గుడ్లు పెడతాయి. కోడికి 130గ్రాముల దాణా వేయాలి. మార్కెట్‌లో ప్రస్తుత ధరల ప్రకారం మేతకి రూ.45 వేలు ఖర్చవుతుంది. కూలీల ఖర్చు, కరెంటు బిల్లు, ఫారం అద్దె కలిపితే ఆదాయం కన్నా ఖర్చు ఎక్కువ ఉంటుంది. ఇతర రాష్ట్రాలు కోళ్ల పరిశ్రమకు అండగా నిలుస్తుంటే.. మన రాష్ట్రంలో పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇచ్చిన రాయితీలు ఇవ్వకపోగా.. ముడిసరుకు, దాణా, ఔషధాల ధరలు పెంచడంతో నిర్వహణ భారంగా మారిందంటున్నారు. ప్రభుత్వం తగిన సాయం చేయకుంటే కోళ్ల ఫారాలు మూసివేయడం తప్ప మరో గత్యంతరం లేదంటున్నారు.

**విద్యుత్‌శాఖ రాయితీ ఇస్తే కాస్త ఊరట...** పౌల్ట్రీరంగం ఆటుపోట్లను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నా క్షేత్రస్థాయిలో అది అమలవడం లేదు. కోళ్ల పరిశ్రమ పెద్ద తరహా పరిశ్రమకిందకు రాదని, వ్యవసాయ అనుబంధ పరిశ్రమగా గుర్తించి విద్యుత్ బిల్లులో 2శాతం రాయితీ ఇవ్వాలని విద్యుత్‌శాఖకు ప్రభుత్వం సూచించింది. దీనికి ఆశాఖ నుంచి స్పందన లేకపోవడంతో లక్షల రూపాయలు విద్యుత్ బిల్లుగా చెల్లిస్తున్నామని పౌల్ట్రీ రైతులు పేర్కొంటున్నారు. విద్యుత్ సంస్థ నుంచి రాయితీ అమలుచేస్తే రూ.10వేల వరకు ఆదా అవుతుంది.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం చేయకండి

### చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**చిత్తూరు క్రైమ్, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో 50 ఫిర్యాదులు స్వీకరించినట్టు చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి సోమవారం తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను



జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలపై న్యాయం పొందేలా నిబద్ధతతో పని చేయాలన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు, నేరుగా ఎస్పీను అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్, అడ్మిన్ ఇంచార్జ్ ఎస్.ఆర్.రాజశేఖర రాజును, చిత్తూరు సబ్–డివిజన్ డి.ఎస్పీ టి.సాయినాథ్‌ను కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేయడమే మా లక్ష్యం అని ఎస్పీ అన్నారు. ఈ ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకొని ప్రజలు న్యాయం పొందేలా చూడాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.పోలీసులు ప్రజలకు అందుబాటులో ఉండి, వారి సమస్యలను చట్టబద్ధంగా పరిష్కరించాల్సిన బాధ్యత ఉంది,"అని ఎస్పీ మరోసారి గుర్తు చేశారు.

## తొగటవీర క్షత్రియ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని తొగటవీర క్షత్రియ సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం జిల్లాఅధ్యక్షులు మందపల్లి బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉన్న జిల్లా కార్యవర్గ సభ్యులు, ఆల్ ఇండియా తొగట వీర క్షత్రియ ట్రస్ట్ కార్యదర్శి తొగట వెంకటేశ్వర్లు, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొండయ్య మూలం చంద్రప్ప చిత్తూరు జిల్లా అధ్యక్షులు పురం మల్లయ్య గుంటూరు జిల్లా అధ్యక్షులు అనంత మల్లికార్జున పల్నాడు జిల్లా అధ్యక్షులు సూపూరు బాలయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నందు తిరుపతి జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎంవి.చలపతి ,మాలే నాగేంద్ర కుమార్, సహాయ కార్యదర్శి తెకూరు వెంకటరమణ చావడం శివమ్మ జోకా బ్రహ్మానందం నార్నవరం కోమల్, కొరకోటి రాజు, ఎర్రవారిపాలెం మండలంఅధ్యక్షులు నార్నవరం రెడ్డప్ప పిచ్చాటూరు మండలం గౌరవాధ్యక్షులు మునస్వామిదురై రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## నగరపాలక సంస్థలో పీజీఆర్ఎస్‌కు 33వినతులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 33 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజాఫిర్యాదుల పరిష్కారవేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 18 మంది కార్యాలయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 13 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు



తెలిపారు. కాగా తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, కార్పొరేటర్ రేవతి కమిషనర్‌ను కోరారు. భవాని నగర్, ఆటోనగర్‌లో భూగర్భడ్రైనేజి సమస్య పరిష్కరించాలని, కల్లూరు గ్రామం, కొత్తపల్లిలో ఇంటిపట్టాలు ఇచ్చారు. స్థలం చూపాలని, సుందరయ్యనగర్‌లో డ్రైనేజి సమస్య పరిష్కరించాలని, మారుతి నగర్ పెద్ద కాలువలో నీరు సజావుగా వెళ్లేలా చూడాలని, చంద్రశేఖర్ రెడ్డి కాలనిలో నీటి కనెక్షన్ ఇప్పించాలని, సుందరయ్య నగర్ 8క్రాసులో రోడ్డు, కాలువలు నిర్మించాలని, శవాల ఊరేగింపులో పూలు చల్లడం, పుట్టినరోజు వేడుకలను అర్ధరాత్రి నిర్వహించడం ఇబ్బందిగా ఉంది పరిశీలించాలని, అమర రాజ కంపెనీ ఉద్యోగుల కోసం వాహనాలు పార్కింగ్ చేయడంతో ఇబ్బందిగా ఉంది పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డిఈలు, ఏసీపీలు, శానిటరీ సూపర్ వైజర్లు ఉన్నారు.

## జాతీయ స్థాయి పోలీస్ హాకీ పోటీల్లో ప్రతిభ చూపిన తిరుపతి జిల్లా పోలీసులు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు సోమవారం 74వ ఆల్ ఇండియా పోలీస్ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీలు 2025-26, రాజ్‌కోట్ సిటీ, గుజరాత్ రాష్ట్రం నందు నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పోలీస్ హాకీ జట్టుకు ప్రాతినిధ్యం వహించి ప్రతిభ కనబరిచిన తిరుపతి జిల్లా పోలీస్ సిబ్బంది టీఎస్ అమృత్ కుమార్ (పిసి-873), ఈస్ట్ పోలీస్ స్టేషన్ ఎం.వరముని (పిసి-1037), బిఎన్ కండ్రిగ పోలీస్ స్టేషన్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ అభినదించారు. ఎస్పీ మాట్లాడుతూ జాతీయ స్థాయి క్రీడాపోటీల్లో రాష్ట్రానికి జిల్లా పోలీస్‌శాఖకు గౌరవం తీసుకు వచ్చినందుకు ఇరువురుసిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తూ, వారి క్రీడా ప్రతిభను ప్రశంసించారు. అలాగే, పోలీస్‌శాఖలో క్రీడలకు ప్రోత్సాహం కల్పించాలనే ఉద్దేశంతో వారి సేవలకు గుర్తింపుగా రివార్డు ప్రకటించారు.




## 'కరెంటోళ్ళ జనబాట'ను ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి

### మొగరాల వద్ద నూతన సబ్ స్టేషన్ ప్రారంభం

### రూఫ్ టాప్ సోలార్ విద్యుత్తుకు ప్రోత్సాహం

### రైతులకు నాణ్యమైన విద్యుత్తు.. మంత్రి గొట్టిపాటి రవికుమార్

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్) పరిధిలో 'కరెంటోళ్ళ జనబాట' కార్యక్రమాన్ని రాష్ట్ర ఇంధన శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం లాంచనంగా ప్రారంభించారు.తిరుపతి జిల్లా పాకాల మండలంలోని కృష్ణాపురం గ్రామం వద్ద 'కరెంటోళ్ళ జనబాట'ను, మొగరాల గ్రామం వద్ద నూతనంగా నిర్మించిన 33/11 కెవి సబ్ స్టేషన్‌ను ఏపీ ఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పూతలపట్టు ఎమ్మెల్యే కె.మురళీమోహన్‌లతో కలిసి మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసమే 'కరెంటోళ్ళ జనబాట' వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వినియోగదారులు తమ విద్యుత్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకునేందుకు అవకాశం ఏర్పడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్‌పై వినియోగదారుల్లో మరింతగా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కృష్ణాపురంలోని గ్రామస్తులతో మాట్లాడి విద్యుత్ వినియోగం, బిల్లుల చెల్లింపు, సేవలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**మొగరాల వద్ద సబ్‌స్టేషన్ ప్రారంభం....** పాకాల మండలం, మొగరాల గ్రామం వద్ద నూతన సబ్ స్టేషన్‌ను ప్రారంభించిన అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన



విద్యుత్ సరఫరా చేసేందుకు వీలుగా అవసరమైన చోట్ల సబ్‌స్టేషన్‌ల నిర్మాణాన్ని చేపట్టామన్నారు. పీఎం కుసుమ్ పథకం కింద ఫీడర్ సోలరైజేషన్ ద్వారా సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసి, రైతులకు మరింత మెరుగ్గా పగటిపూట 9 గంటల విద్యుత్తును సరఫరా చేస్తామన్నారు.

**50మందికి కారుణ్య నియామక పత్రాలు...** ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో కారుణ్య నియామకాల కింద 50 మందికి ఉద్యోగ నియామక పత్రాలను రాష్ట్ర ఇంధన శాఖామంత్రి గొట్టిపాటి రవికుమార్ చేతుల మీదుగా అందజేశారు. మంత్రి మాట్లాడుతూ మన రాష్ట్రం క్లీన్ ఎనర్జీ దిశగా అడుగులు వేయడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్పీడీసీఎల్ డైరెక్టర్లు కే. గురవయ్య, పి. అయూబ్ ఖాన్, కె.రామ మోహన్ రావు, చీఫ్ జనరల్ మేనేజర్లు జె.రమణాదేవి, ఎన్.శోభా వాలెంటీనా, పీహెచ్ జానకిరామ్, కె.ఆదిశేషయ్య, పి. సురేంద్ర నాయుడు, ఆర్డీవో రామ్మోహన్, తిరుపతి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి.చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలలో జిల్లాకు మొదటి స్థానం

**– విజేతలను అభినందించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



– సి.ఇ.ఓ. సెట్విన్, చిత్తూరు జిల్లా

చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్: శ్రీ వివేకానంద స్వామి జయంతి సందర్భముగా ప్రతి ఏటా నిర్వహించే జాతీయ యువజనోత్సవము లలో భాగముగా రాష్ట్ర స్థాయిలో యువజనోత్సవములు రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ, విజయవాడ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలు కె.యల్. యూనివర్శిటి, గుంటూరు నందు 19, డిశంబరు, 2025న నిర్వహించారు. రాష్ట్ర స్థాయిలో పాల్గొనేందుకు అర్హత పొందిన పవన్ గ్రూప్ (జానపద న ృత్యం (గ్రూపు) పాల్గొనడము జరిగినది. ఇందులో చిత్తురు జిల్లా తరపున జిల్లా నుంచి ప్రథమ స్థాయిలో నిలిచిన పవన్ గ్రూపు వారు రాష్ట్ర స్థాయిలో పాల్గొనడం జరినది. పవన్ గ్రూప్ (జానపద న ృత్యం (గ్రూపు) వారు రాష్ట్ర స్థాయిలో పాల్గొని ప్రథమ స్థాయిలో గెలుపొంది అర్హత కల్గినారు. వీరిని జాతీయ యువజనోత్సవములో పాల్గొనుటకు అర్హత కైవసం చేసుకున్న వారిని జిల్లా కలెక్టర్ అభినందించారు.

# రెగ్యులరైజేషన్, సమాన పనికి సమాన వేతనం కల్పించేలా కేబినెట్ సబ్ కమిటీ నిర్ణయం తీసుకోవాలి

**-విద్యుత్ శాఖా మంత్రికి ఏపీఇసిఇఎ విజ్ఞప్తి**



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఏపీఎస్పీడీసీఎల్ పరిధిలో పనిచేస్తున్నటువంటి 27 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులరైజేషన్ చేసి, సమాన పనికి సమానం కల్పించేలా క్యాబినెట్ సబ్ కమిటీ నిర?యం తీసుకునేలా సహకరించాలని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు ఆంధ్ర ప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (జి- 3045) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మండ్యం సుధాకర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం రెండు రోజుల పర్యటన నిమిత్తం తిరుపతికి విచ్చేసిన మంత్రిని అసోసియేషన్ నాయకులతో పాటు వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ..పిఆర్సి 2022 ప్రకారం కార్మికులకు రావాల్సిన 16 నెలల అరియర్స్,రెండు ఇంక్రిమెంట్లు, అలాగే 2026 జనవరి నుంచి జీతాల చెల్లింపును అమలు చేసినందుకు విద్యుత్ కార్మికుల తరపున మంత్రికి హ ృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అదేవిధంగా కార్మికుల రెగ్యులరైజేషన్ సమాన పనికి సమాన వేతనం అంశానికి సంబంధించి విద్యుత్ యాజమాన్యం ఏర్పాటు చేసిన ఐఏఎస్ అధికారుల కమిటీ నివేదిక ఆధారంగా, క్యాబినెట్ సబ్ కమిటీ ద్వారా తమకు న్యాయం జరిగేలా నిర?యం తీసుకుని విద్యుత్ కార్మికులకు మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. విద్యుత్ సంస్థలో 24/7 నిరంతరం సేవలందిస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తమకు న్యాయమైన హక్కులను కల్పిస్తుందని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దివాకర్

# జిల్లాస్థాయికి ఎంపికైన కట్టకింద వెంకటాపురం విద్యార్థులు




**రామచంద్రాపురం, మేజర్ న్యూస్:** గతవారం మండల స్థాయిలో నిర్వహించిన సెలీ^బి పరీక్షల్లో కట్టకింద వెంకటాపురం ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు మహేంద్ర నవ్య శ్రీ విజయ గోవింద్ అరవింద్ కుమార్ విద్యార్థులు జిల్లాస్థాయి స్పెషల్ బి ఆంగ్ల నైపుణ్య పరీక్షల్లో అర్హత సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు గుర్రప్ప తెలిపారు. విద్యార్థులు ఎంపిక పట్ల గ్రామస్తులు తల్లిదండ్రులు హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్ఞానేశ్వరి హరికృష్ణ జయప్రద తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ గణిత దినోత్సవం



**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని చీకటి పల్లి మోడల్ ప్రైమరీ స్కూల్ నందు సోమవారం నాడు జాతీయ గణిత దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు భాస్కర్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ వంటి మహనీయుడిని స్మరించుకుంటూ ఆయన గణితానికి చేసిన సేవలను విద్యార్థులకు తెలియజేస్తూ, గణితాన్ని సులభ పద్ధతిలో ఏ విధంగా నేర్చుకోవాలో ప్రతి ఒక్కరికి తెలియపరిచిన ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ గురించి తెలుపుతూ విద్యార్థులు ఎప్పుడు కూడా గణితాన్ని కష్టంగా భావించకుండా ఇష్టంతో చదివితే అదొక గొప్ప అనుభూతిని కలిగిస్తుందన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరికి గణితం అనేది నిజజీవితంలో చాలా అవసరమన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ గణితం పట్ల విద్యార్థులకు ఉన్న భయాన్ని తొలగించడానికి ప్రయత్నాలు జరిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్ చంద్ర, సహోపాధ్యాయులు భాస్కర్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రామానుజన్ విద్యార్థులకు ప్రేరణ కావాలి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** గణిత ప్రతిభ పితామహులు శ్రీనివాస రామానుజన్ జీవితం ప్రతి విద్యార్థికి ప్రేరణ కావాలని పాఠశాల చైర్మన్ డాక్టర్ తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఆర్కేఎస్ నెక్ట్స్ జెన్ స్కూల్లో సోమవారం జాతీయ గణిత దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమం ప్రారంభించి ప్రసంగించారు. గణితం విద్యార్థుల్లో తర్కశక్తి, విశ్లేషణ సామర్థ్యం, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించే ప్రధాన శాస్త్రమని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ ఆర్కే విమల మాట్లాడుతూ భారతదేశ గణిత ప్రతిభకు ప్రతీకలైన శ్రీనివాస రామానుజన్ జీవితం ప్రతి విద్యార్థికి ప్రేరణగా నిలుస్తుందన్నారు. గణితంలోనే కాకుండా శాస్త్ర, సాంకేతిక రంగాల్లో కూడా అత్యంత కీలకమైనదని వివరించారు. రామానుజన్ పరిశోధనలు ప్రపంచ గణిత రంగాన్ని ప్రభావితం చేశాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ శివ కుమార్ రెడ్డి గణితం, అబాకస్, 2డి%-%3డి షేప్స్ మధ్య ఉన్న అనుబంధాన్ని వివరించారు. అబాకస్ ద్వారా వేగవంతమైన లెక్కలు, మానసిక గణన, ఖచ్చితత్వం పెరుగుతాయని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన 2డి, 3డి ఆకారాల వివరణలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు రామానుజన్, పైథాగరస్, ఆర్యభట్ట వంటి మహానుభావుల జీవిత చరిత్రలను కథనాలు, పాటలు, స్కిట్ల రూపంలో ప్రదర్శించారు. గణిత ప్రాముఖ్యతను తెలియజేసేలా నిర్వహించిన స్కిట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో బాబురెడ్డి, ఆర్కే ఎస్ నెక్ట్స్ స్కూల్, విక్ష క్యాంపస్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా స్ప్రింగ్ డేల్ స్కూల్ వార్షికోత్సవం

**– విద్యార్థులలో ప్రతిభ ఆత్మవిశ్వాసం పెంపుకు నిరంతర కృషి : చైర్మన్ కేఎస్ వాసు**




**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు పాఠశాల నిరంతరం కృషి చేస్తుందని చైర్మన్ కే.ఎస్ వాసు తెలిపారు. కరకంబాడి రోడ్డులోని స్ప్రింగ్ డేల్ స్కూల్ 18వ వార్షికోత్సవం సోమవారం మహతి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పిల్లలలో సృజనాత్మకతను నాయకత్వం లక్షలాలలో పెంపొందించేందుకు టీం వర్క్ ప్రత్యేక సాక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం తల్లిదండ్రుల సహకారం, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గనిర్దేశం వల్లే ఈ వేడుక మరింత ప్రత్యేకంగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా 2025 పది పరీక్షల్లో అర్జునుడు కుమార్కును సాధించిన విద్యార్థులకు మెడల్స్ ను అందజేసి అభినందించారు. అనంతరం వేడుకల్లో భాగంగా స్ప్రింగ్ డేల్ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ కేఆర్ అనురాధ గోపాల్, పరిపాలన అధికారి కే చంద్రశేఖర్, వీఆర్వో సాంబశివరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎస్సైని ఘనంగా సన్మానించిన దివ్యాంగుల సంఘం నాయకులు



**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** పల్స్ పోలియో దినోత్సవాన్ని సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షులు షేక్ ఇర్షాద్ ఆధ్వర్యంలో రొంపిచెర్ల పోలిస్ స్టేషన్ లో ఎస్సై మధుసూదన్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూన జిల్లా లోని వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఇర్షాద్ ఎస్.ఐ కి వివరించడం జరిగింది. అలాగే వికలాంగులకు ఏమయినా సమస్యలు ఎదురైతే వాటికి తక్షణమే పరిష్కరించి న్యాయం జరిగేటట్లు చూడాలని జిల్లా అధ్యక్షులు ఇర్షాద్ కోరడం జరిగింది. ఇందుకు ఎస్.ఐ మధుసూదన్ సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ అలీ, మొహమ్మద్ రఫీ, హనీఫ్, దిలీప్, వాసు, సుధీర్, అబ్దుల్ రెహమాన్ పాల్గొన్నారు.

# నేటి విద్యార్థులే రేపటి గణిత మేధావులు



**ఎస్ ఆర్ పురం, మేజర్ న్యూస్:** ఎస్ ఆర్ పురం మండలంలోని గంగమ్మ గుడి ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం నాడు భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళావతి మాట్లాడుతూ గణితం అనేది తర్కం, క్రమశిక్షణ మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించే ముఖ్యమైన శాస్త్రం. మన దైనందిన జీవితంలో లెక్కలు, కొలతలు, సమయం వంటి అన్ని విషయాల్లో గణితానికి కీలక పాత్ర ఉంటుంది అనీ విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం పాఠశాల లోని విద్యార్థులకు క్విజ్ పోటీలు, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాల నిర్వహించిన సాంస్క ృతి కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయురాలు సత్య, ఉపాధ్యాయ బ ృందం బాలాజీ, చంద్రశేఖర్, బాబు, సరోజమ్మ, పద్మశ్రీ, జానకి దేవి, లోకనాథం, అరుణకుమారి, ప్రసన్నకుమారి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ స్థలాలు ఆక్రమణ

**– చోద్యం చూస్తున్న రెవిన్యూ అధికారులు**

**ఓజిలి, మేజర్ న్యూస్:** మండలంలోని వాకాటి వారి కండ్రిగ గ్రామంలోని ఏకలవ్య గురుకుల పాఠశాల ప్రాంగణం ఇరువైపులా కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయి. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ స్థలాలకే కబ్జారాయుళ్లు గురి పెడుతున్నారు. అసలే భూముల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. ఈ తరుణంలో కబ్జారాయుళ్ల కళ్లు ఖాళీ స్థలాలు, ప్రభుత్వ స్థలాలపై పడుతున్నాయి. దీనికి ప్రభుత్వ స్థలాలనే కబ్జారాయుళ్లు ఎన్నుకుంటున్నారు. ప్రభుత్వ భూములను కాపాడాల్సిన రెవెన్యూ అధికారులే అక్రమార్కులకు అండగా నిలబడుతున్నారు. దీంతో అక్రమార్కులు ప్రభుత్వ భూములపై గద్దలా వాలుతూ ప్రభుత్వ భూములను ఎక్కడెక్కడ కబ్జాలకు పాల్పడుతున్నారు. ఓజిలి మండలంలోని వాకాటి వారి కండ్రిగ ఏకలవ్య గురుకుల పాఠశాల ఇరువైపుల లక్షల రూపాయలు విలువచేసే ప్రభుత్వ స్థలాలు కబ్జా చేసి ఇరువైపులా ఫెన్సింగ్లు ఏర్పాటు చేసి కబ్జా చేస్తున్నారు. ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురవుతుంటే రెవిన్యూ అధికారులు మాత్రం చర్యలు తీసుకోకపోవడం కబ్జాదారులు ఇష్టానుసారంగా కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములు ఆక్రమించేస్తున్నారు. ఆక్రమించిన ప్రభుత్వ స్థలాలు భూముల్లో గడ్డివాములు,రేకుల షెడ్లు, ఫెన్సింగ్లు వేసి లక్ష రూపాయలు విలువ చేసే ప్రభుత్వ స్థలాలను ఆక్రమించేసి అక్రమ నిర్మాణాలు చేయడం యథేఛగా సాగుతున్నాయి. అంతేకాక ప్రభుత్వ భూముల్లో సర్కారు అనుమతులు లేకుండానిర్మాణం జరుగుతున్నా చూసీ చూడనట్లు అధికారులు వ్యవహరిస్తున్న తీరుతో అనేక అనుమనాలకు తావిస్తున్నది. ప్రభుత్వ భూములలో కబ్జాదారులు యథేఛగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారు. ఇకనైనా రెవెన్యూ అధికారులు స్పందించి కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూములను కాపాడాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

# పట్టణంలో సమస్యలు ఏమైనా ఉంటే జనవాణి దృష్టికి తీసుకురండి



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని జనసేన నియోజకవర్గ ఆఫీస్ కార్యాలయం నందు సోమవారం జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జ్ చిన్నారాయులు ,పట్టణ అధ్యక్షులు నరేష్ రాయల్ మాట్లాడుతూ పట్టణంలో ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే జనవాణి ద్వారా తమ ద ృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి క ృషి చేస్తామన్నారు. అలాగే ఈరోజు జరవాణి కార్యక్రమంలో సుభారాం డిగ్రీ కళాశాల నందు 14.5 ఎకరాల్లో ఉన్న కాలేజీకి ప్రహరీ గోడ నిర్మించాలని వినతి పత్రం సమర్పించారని తెలిపారు. ఈ ప్రహరీ గోడ విషయాన్ని డిప్యూటీ సీఎం ద ృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొదలియార్ వెలాఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మనీ, రాయల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పీజీ ఆర్ఎస్ ఫిర్యాదుల పై ప్రత్యేక శ్రద్ధ వహించండి

**– నగర పాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** చిత్తూరు నగర పాలక కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 8 వినతులు అందినట్లు నగర కమిషనర్ పి. నరసింహ ప్రసాద్ తెలిపారు. సోమవారం నగర పాలక కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. అర్జీలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. గతవారం అందిన వినతుల పరిష్కారంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈ వెంకటరామి రెడ్డి, ఏసీపీ నాగేంద్ర ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పబ్లిక్ హెల్త్ కార్మికురాలు మృతికి నివాళి

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగర పాలక సంస్థ పారిశుద్ధ్య విభాగంలో పొరుగుసేవల కింద పబ్లిక్ హెల్త్ కార్మికురాలుగా విధులు నిర్వహిస్తున్న వాణి మృతికి నగర మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి. నరసింహ ప్రసాద్, ఎంహెచ్ఓ డా పి.లోకేష్ లు నివాళులు అర్పించారు. 17వ వార్డు పరిధిలో విధులు నిర్వహిస్తున్న వాణి అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం చిత్తూరు అంబేద్కర్ నగర్ లోని మృతురాలి నివాసానికి వెళ్లి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వం తరపున మట్టి ఖర్చుల కింద రూ.15వేలు కుటుంబ సభ్యులకు అందించారు. ప్రభుత్వం నుంచి అన్ని విధాల ఆదుకుంటామని చెప్పారు. శానిటరీ ఇన్స్పెక్టర్లు, మేస్త్రీలు, కార్మికులు మృతురాలికి నివాళులర్పించారు.



## తడుకు చందుకి మరోసారి అందలం

**–ఏబీవీపీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎస్ ఎఫ్ డి కో– కన్వీనర్‌గా తడుకు చందు**



**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ 44వ రాష్ట్ర మహాసభలు ఈనెల 19, 20, 21, తేదీల్లో ఒంగోలు నిర్వహించారు. ఈసందర్భంగా నాయుడుపేట వాసి అయిన తణుకు లోకనాథం కుమారుడు తణుకు చందు నీ అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర స్టూడెంట్స్ ఫర్ డెవలప్మెంట్ (ఎస్ ఎఫ్ డి కో–కన్వీనర్ గా ఎన్నికైనట్టు ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు నూజివీడు శ్రీనివాస్ ప్రకటించారు.గతంలో అనేక విద్యారంగ సమస్యల మీద పోరాటం చేస్తూ గతంలో అఖిల భారత విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా,నాయుడుపేట ఓజిలి పెళ్ళకూరు3 మండలం కన్వీనర్‌గా, నాయుడుపేట నగర కార్యదర్శిగా, 2019 ఏబీవీపీ కార్యకర్తగా బాధ్యతలు నిర్వహించారు. ఆయన చేసిన కార్యక్రమాలను గుర్తించి నేడు రాష్ట్రం ఎస్ ఎఫ్ డి కో కన్వీనర్‌గా బాధ్యతలు అప్పగించారు. అనంతరం నాయుడుపేట ఏబీవీపీ కార్యకర్తలు, తిరుపతి జిల్లా కార్యకర్తలు నాయుడుపేట వ్యక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## భాష్యంలో క్యాలిబర్ మేథ్స్ క్విజ్ కాంటెస్ట్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఎయిర్ బైపాస్ రోడ్డు న్యూ బాలాజీ కాలనీలోని భాష్యం క్యాంపస్ లో జోనల్ ఇన్చార్జి లక్ష్మణ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు సోమవారం క్యాలిబర్ టెస్ట్, మేథ్స్ క్విజ్ కాంటెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి ఐఐటి ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ వెంకయ్య విచ్చేసి మాట్లాడారు. క్యూరియసిటీ, ఆలోచన గ్రహణశక్తి ఏకాగ్రత, సృజనాత్మకత శక్తిని, విద్యార్థులు పెంపుకోవాలన్నారు. పట్టుదలతో చదువుతూ ఉన్నత అవకాశాలు అందిపుచ్చుకోవాలని, విద్యార్థి దశ నుండి నిరంతర సాధన అవసరమని టెక్నాలజీలో వస్తున్న మార్పులను స్వీకరించాలని, అందుకు నిరంతర ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మేథ్స్ క్విజ్ విజేతలను ప్రకటించి వారికి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో భాష్యం ప్రిన్సిపల్ నేతాజీ, హెచ్ఎం మనీ అంజలి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆధునిక రంగాలల్లో గణిత శాస్త్రం కీలకం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** క్వాంటమ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధస్సు, ఇంటర్ డిసిప్లెనరి రీసెర్చ్ వంటి ఆధునిక రంగాలల్లో గణిత శాస్త్రం కీలక పాత్ర పోషిస్తోందని ఆంధ్రవర్సిటీ వీసీ ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్ పేర్కొన్నారు. సోమవారం ఎస్వీయూలో శ్రీనివాస రామానుజన్ 138 వ జయంతిని పురస్కరించుకొని గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ భవిష్యత్ సాంకేతిక అభివృద్ధికి గణితం పునాదిగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా మ్యాథ్స్ మాటిక్స్ అండ్ ఇంజనీరింగ్ అప్లికేషన్స్ అనే అంశంపై జరిగిన జాతీయ సదస్సు పరిశోధకులకు, విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు, కన్వీనర్ ప్రొఫెసర్ జయసుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పద్మావతమ్మ, ప్రొఫెసర్ కే శోభలత, 250మంది పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వచ్ఛఆంధ్ర సాధనే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**– పల్లె ప్రాంతాలు పారిశుద్ధ్యానికి మారుగా నిలవాలి**
**– చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు**
**– జీడి నెల్లూరు నియోజకవర్గానికి ఈ–ఆటోలను అందించిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు**
**– జెండా ఊపి ఆటోలను ప్రారంభించిన ఎంపీ దగ్గుమళ్ళ, ఎమ్మెల్యే డాక్టర్ థామస్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** స్వచ్ఛఆంధ్ర సాధనే కూటమీ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు. పల్లె ప్రాంతాలు పారిశుద్ధ్యానికి మారుగా నిల వాలనీ, ఇది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పమని తెలియజేశారు. ఈ నేపథ్యంలోనే తాను పంచాయతీల ప్రగతిని దృష్టిలో ఉంచుకొని, తడి చెత్త– పొడి చెత్తను సేకరించినందుకు ఈ– ఆటోలను గంగాధర నెల్లూరు నియోజక వర్గానికి అందించినట్లు తెలిపారు. భవిష్యత్తులో చిత్తూరు పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాలన్నిటికి ఈ–ఆటోలను అందించేందుకు తన వంతు కృషి చేస్తానని చెప్పారు.ఎంపీ నిధుల ద్వారా మంజూరైన 20 ఈ–ఆటోలను సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ప్రాంగణంలో, చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్తో కలిసి జీడి నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ నేతృత్వంలో జీడి నెల్లూరు నియోజకవర్గానికి అందజేశారు ఎంపీ. అంతేకాకుండా వారితో కలిసి జెండా ఊపి ఈ– ఆటోలను ప్రారంభించారు. ఎంపీ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పించిన మేరకు స్వర్ణ ఆంధ్రా– స్వచ్ఛతే సేవా కార్యక్రమం ఏపీలో దిగ్విజయంగా జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా తాను ఈ–ఆటోలను జీడి నెల్లూరు నియోజకవర్గం లోని పంచాయతీలకు అందించినట్లు తెలిపారు. ఈ– ఆటోలు తడి చెత్త –పొడి చెత్తను సేకరించి, తద్వారా సంపదను సృష్టించేందుకు దోహదపడతాయన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలను సుందరంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. ఈ–ఆటోలు కూడా పంచాయతీల ప్రగతికి తోడ్పాటునందిస్తాయని తెలియజేశారు. కార్యక్రమంలో నగర మేయర్ కుమారి అముద, చూడా చైర్పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్యే మనోహర్, కార్పొరేటర్ అశోక్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బాబు,మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, మాజీ ఎంపిటిసి తిరుమల,జీడి నెల్లూరు కూటమి నాయకులు, కార్యకర్తలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## బి.వి.బిలో ఘనంగా మేథావి రామానుజన్ జయంతి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** భారతీయ విద్యాభవన్ శ్రీవేంకటేశ్వర విద్యాలయంలో శ్రీనివాస రామానుజన్ జయంతి సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ విద్యా భవన్, సంచాలకులు, కోశాధికారి డాక్టర్ నడింపల్లి సత్యనారాయణ రాజు హాజరై ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ ప్రారంభించారు. ప్రతివారికి అవసరమైన సబ్జెక్టు గణితమన్నారు. గణితం లేకుండా సైన్స్ అండ్ డెవలప్మెంట్ లేదని, గణితంలో పరిష్కారం కావు అనుకున్న కొన్ని సమస్యలకు నమక్కల్ అమ్మవారి ఆశీస్సులతో పరిష్కారం కనుగొన్న గణిత రామానుజన్ అని తెలిపారు. గణితం భరతనాట్యం సంగీత నృత్య రూపాలతో అనుసంధానించబడిందని, గణిత విశ్లేషణ, అనంత శ్రేణులు, అవిరామ భిన్నాలు వంటి గణిత విభాగాలలో విశేష కృషి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ గణిత పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి.పద్మజ, వైస్ ప్రిన్సిపల్,పాఠశాల కమిటీ సభ్యులు, గణిత ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పొదుపు వారోత్సవాలలో ప్రతిభ చాటిన గీతం విద్యార్థులు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో గీతం విద్యార్థులు ప్రథమ బహుమతి కైవసం చేసుకున్నారని ప్రిన్సిపల్ కిన్నెర శ్రీదేవి తెలిపారు. ఈ మేరకు నిర్వహించిన ఇంధన పొదుపు వారోత్సవాలలో గీతం పాఠశాల విద్యార్థులు కె తేజేశ్వర్, ఎంపి బుషీల్ సాయి "పియమ్ సూర్యఘర్ ముఫ్ బిజిలీ యోజన ప్రాజెక్టు"ప్రదర్శించి ప్రథమ స్థానంలో నిలిచారు. ఉత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులను మంత్రి గొట్టిపాటి రవికుమార్, లోలేటి శివకుమార్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అభినందించారు. ఈ సందర్భంగా గీతం విద్యార్థులను అభినందించిన అధికారులకు ప్రిన్సిపల్ కిన్నెర శ్రీదేవి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ తమ్మినేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమ పాఠశాల స్థాపించిన మొదటి నుంచి విద్యార్థులలో సామాజిక స్పృహ అంశాలను పెంపొందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. పాఠశాల చైర్ పర్సన్ పాలడుగు విజయగారు విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**–టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్**



**పలమనేరు మేజర్‌న్యూస్:** తెలుగు దేశం పార్టీకికంచుకోట అయిన చిత్తూరు పార్లమెంట్ నియోజక వర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి సూచించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తవణంపల్లి మండలంనకు చెందిన వై.సునీల్ కుమార్ చౌదరి నియమితులయ్యారు. దీంతో తొలుత ఎమ్మెల్యేని పలమనేరు పార్టీ కార్యాలయంలో తవణంపల్లి మండల నాయకులతో కలసి సోమవారం మర్యాద పూర్వకంగా కలసి సన్మానించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కల్పించిన గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలోని పెద్దల సలహాలు సూచనలతో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో తవణంపల్లి మండలానికి చెందిన మాజీ ఎంపీటీసీ రవిప్రసాద్, నాయకులు సమీర్ చౌదరి, శివకుమార్, ప్రకాష్, సువిష్,సురేష్, రెడ్డప్ప పాల్గొన్నారు.

## కెసిఆర్, జగన్ ఇద్దరూ ఫేక్ లీడర్లు



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అబద్దపు మాటలతో, నకిలీ నాటకాలతో అమాయ కపు తెలంగాణా సమాజాన్ని మోసగించిన కెసిఆర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకాన్ని అభూతకల్పనలతో మోసగించి దోచుకున్న జగన్ రెడ్డి ఇద్దరూ కూడా ఫేక్ లీడర్లే అని శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం నాయకులు ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరుగున పడిన తన రాజకీయ జీవితాన్ని పునరుజ్జీవనం చేసుకోవడానికి ప్రతిసారీ అటు చంద్రబాబుని, ఇటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దోపులుగా చిత్రీకరించి, తెలంగాణా పౌర సమాజాన్ని మోసగించి అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్న ఫాం హౌస్ పులకేశి కెసిఆర్ నిన్నటి రోజున తన మానస పుత్రుడు జగన్మోహనుడి జన్మదినాన్ని పురస్కరించుకొని చంద్రబాబు నాయుడుపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. కెసిఆర్ చెప్పినట్లు ఫేక్ ఒప్పందాలు చేసుకున్నది, ఆయన శిష్యుడు జగన్ పెట్టిన ఇన్వెస్టర్ సమిట్లో అని తెలిపారు. చాలా రోజుల తరువాత నిద్ర లోంచి బయటకు వచ్చి క్రియాశీలకం అయ్యారు కదా, మర్చిపోయి ఉంటారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, తంగేళ్ళ పాలెం పిఏసియస్ ఛైర్మన్ బీమాల భాస్కర్, శ్రీకాళహస్తి పట్టణ సహకార బ్యాంకు మాజీ ఛైర్మన్ డి.వి.నారాయణ, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తిరుపతి పార్లమెంటు నాయకులు మణి, గాజుల భగత్, గంగానపల్లి రమేష్, సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ కూలీల కడుపు కొట్టే బిల్లును రద్దు చేయాలి



**పలమనేరు మేజర్‌న్యూస్:** గ్రామీణ ప్రాంత కూలీల కడుపు కొట్టే కొత్త ఉపాధి హామీ బిల్లును వెంటనే రద్దుచేసి యధాతధంగా కూలీలకు ఉపాధి కల్పించాలని జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ జిల్లా అధ్యక్షులు డి.వి .మునిరత్నం, జిల్లా యూత్ ప్రెసిడెంట్ సోమరాజు, మహిళా నాయకులు, సరస్వతి,రత్నమ్మ ,వాణి, డిమాండ్ చేశారు. అందులో భాగంగా సోమ వారం పలమనేరు పట్టణంలో మానవ హక్కుల కార్యాలయం నందు రాజా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... గతంలో ఉన్న ఎన్ఆర్ఈజీఎస్ స్కీమ్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కూలీలకు వివిధ రకాల ఉపాధి పనులు దక్కడంతో పాటు మౌలిక వసతులు అందుబాటులోకి వచ్చాయని గుర్తు చేశారు. దాంతో నిత్యం కూలి పనులు చేసే వారికి జీవనాడిగా నిలిచిందన్నారు. ఇజీఎస్ పథకం తో గ్రామీణ ప్రాంతాల్లో కూలీలు, రైతులు, ప్రభుత్వ సముదాయాలు కోసం నిధులు ఖర్చు చేశారన్నారు.కేంద్ర ప్రభుత్వం కూలీలు కడుపు కొట్టడానికి ఈజీఎస్ పేరు మార్చడానికి ఇన్ని రోజులు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పనులు కల్పించలేదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వి బి జి ఆర్ ఏ ఎం జి పథ ఈ కార్యక్రమంలో అమానుల్లా, నారాయణ శెట్టి, శాంతమ్మ, ఆనంద, గుర్రం సుబ్రహ్మణ్యం, మంజునాథ్, రమణ, గంగిరెడ్డి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.





## నేటిదినపత్రిక సూర్య 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నేటి దినపత్రిక "సూర్య" 2026 నూతన సంవత్సర శ్రీకాళహస్తి నియోజకవర్గంక్యాలెండర్‌ను సోమవారం తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తిరుపతి జిల్లా కలెక్టరేట్ ఆఫీసులో, తిరుపతి ఎస్పీ ఎల్.సుబ్బ రాయుడు తిరుపతి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం ఎస్పి ఆఫీసులో ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ సూర్యదినపత్రిక ప్రజలకు ఉపయోగపడే మంచివార్తలు ద్వారా ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కారం మార్గంగా తెలపాలని, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలవాలన్నారు. ఎస్పీ ఎల్.సుబ్బ రాయుడు మాట్లాడుతూ సూర్య దినపత్రిక ప్రజల మన్ననలు పొందాలన్నారు. అనంతరం డిఐపిఆర్‌ఓ గురుస్వామిశెట్టి సూర్యదినపత్రిక 2026 క్యాలెండర్‌ను డిఐపిఆర్‌ఓ ఆఫీసులో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూర్య తిరుపతి జిల్లా బ్యూరో బి.పరమేశ్వర్ రాజు, శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇంచార్జ్ విసీ వెంకటయ్య, సత్యవేడు నియోజక వర్గం ఇంచార్జ్ రాజా, తొట్టంబేడు రిపోర్టర్ వి.మునిశేఖర్, రేణిగుంట రిపోర్టర్ రమేష్, ఏర్పేడు రిపోర్టర్ ఎం.ఈశ్వర్, ఫోటోగ్రాఫర్ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.



## శివయ్య సేవలో కంచి పీఠాధిపతి

### స్వాగతం పలికిన తెలుగుదేశం నాయకులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** కంచి పీఠాదిపతులు శివకాళి శక్తి పీఠం మోహన నంద స్వామీ సోమవారం శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్లు దశనార్ధం విచ్చేశారు. వారికి  తెలుగుదేశం పార్టీ నేతలు తంగేళ్లపాలెం సింగిల్ విండో చైర్మన్ భాస్కర్, ఖాదర్, చందు మహేష్ దగ్గరుండి దర్శనం చేయించి వేదపండితుల ఆశీర్వచనం చేసి స్వామి అమ్మవార్ల జ్ఞాపికను అందజేశారు.



## తిరుప్పావై పాశురాల పారాయణ ప్రాశస్త్యం

### ధనుర్మాసానికి విశేష ప్రాధాన్యం

### ఏకాంతంగా అర్చన, తోమాల సేవలు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి మాసోత్సవాల్లో అత్యంత ముఖ్యమైనదిగా భావించే ధనుర్మాసం డిసెంబరు 16వ తేదీన మధ్యాహ్నం 1.23 గంటలకు ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో డిసెంబరు 17వ తేదీ ఉదయం నుండి స్వామి వారికి సుప్రభాత సేవ స్థానంలో తిరుప్పావై పాశుర పారాయణాన్ని నివేదిస్తున్నారు. జనవరి 14వ తేది వరకు తిరుప్పావై సేవ కొనసాగనుంది. ధనుర్మాసానికి విశేష ప్రాధాన్యం.. ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి విశేష కైంకర్యాలు నిర్వహిస్తారు. బిల్వ పత్రాలతో సహస్ర నామార్చన చేస్తారు. శ్రీవిల్లి పుత్తూరు చిలుకలను ప్రతి రోజూ స్వామివారికి అలంకరిస్తారు. ధనుర్మాసం సందర్భంగా శ్రీవారికి విశేష ప్రసాదాలను నివేదిస్తారు. పురాణాల ప్రకారం ధనుర్మాసంలో దేవతలు సూర్యోదయానికి ఒకటిన్నర గంట ముందుగా నిద్రలేచి బ్రహ్మ ముహూర్తంలో శ్రీమహావిష్ణువును ప్రత్యేకంగా ప్రార్థిస్తారు. కావున ఈ మాసానికి సౌర మానంలో ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. ఆండాళ్ తిరుప్పావై పారాయణం ప్రాశస్త్యం.. 12 మంది ఆళ్వార్లలో శ్రీ ఆండాళ్(గోదాదేవి) ఒకరు. ఈమెను నాచియార్ అని కూడా పిలుస్తారు. శ్రీవేంకటేశ్వర స్వామివారిని స్తుతిస్తూ ఆండాళ్ రచించిన 30 పాశురాలను కలిపి తిరుప్పావై అంటారు. ఆళ్వార్ దివ్య ప్రబంధంలో తిరుప్పావై ఒకభాగం. తమిళ సాహిత్యంలో దీనికి విశేష ప్రాచుర్యం ఉంది. శ్రీవారి ఆలయంలో నెల రోజులపాటు జరిగే తిరుప్పావై పారాయణంలో రోజుకు ఒకటి వంతున అర్చకులు నివేదిస్తారు. సాధారణంగా భోగశ్రీనివాసమూర్తికి బదులుగా శ్రీకృష్ణస్వామి వారికి ఏకాంతసేవ నిర్వహి స్తారు. ఈ తిరుప్పావై పఠనం పూర్తిగా ఏకాంతంగా జరుగుతుంది. ఏకాంతంగా తోమాల, అర్చన, అర్జిత సేవలు.. ధనుర్మాసం సందర్భంగా శ్రీవారి ఆలయంలో నిర్వహించే తోమాల, అర్చన సేవలను కూడా ఏకాంతంగా నిర్వహిస్తున్నారు. ఈ కారణంగా జనవరి 14వ తేది వరకు తోమాల, అర్చన సేవలకు భక్తులను అనుమతించరు. ఈ సేవలకు సిఫార్సు లేఖలు స్వీకరించబడవు. వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో ఆర్జిత సేవలు రద్దు. డిసెంబర్ 29 నుండి జనవరి 1వతేది వరకు కళ్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను రద్దు చేశారు. అదేవిధంగా జనవరి 2వ తేది నుండి  8వరకు శ్రీవారి కళ్యాణోత్సవం, ఊంజల్ సేవ, అర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను కూడా ఏకాంతంగా నిర్వహించడం జరుగుతుంది. భక్తులు అనుమతించబడరు. ఈ మార్పులను భక్తులు గమనించి, టీటీడీకి సహకరించాలన్నారు.

## చెంగాళ్ళమ్మ ఆలయంలో ఇస్రో ఛైర్మన్ ప్రత్యేక పూజలు



**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:**

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో వెలసి ఉన్న చెంగాళ్ళమ్మ పరమేశ్వరీ ఆలయానికి ఇస్రో ఛైర్మెన్ నారాయణన్ సోమవారం విచ్చేశాశారు. వీరికి ఆలయ సహాయ కమీషనర్ ప్రసన్న లక్ష్మిఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మ వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీహరి కోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి ప్రయోగాల విజయానికి ముందు చెంగాళ్ళమ్మను దర్శించుకోవటంలో రావడం జరిగిందని అమ్మ వారి ఆశీస్సులతో ఈనెల 24 తేది ఉదయం 9 గంటల 59 నిమిషాలకు ప్రయోగించ నున్న యల్.వి.యం.3.యం 6 రాకెట్ ద్వారా అమెరికా దేశం తయారీ బ్లూ బర్డ్-2 సమ్యూనికేషన్ ఉపగ్రహాన్ని కక్షలోకి పంపనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో షార్‌గ్రూప్ డైరెక్టర్ పి.క్రిష్ణ, ఇస్రో అధికారులు పాల్గొన్నారు.



## వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్యులకే పెద్దపీట

**పదిరోజుల్లో 182 గంటల దర్శన సమయంలో 164 గంటలు సామాన్యులకే కేటాయింపు**

**ఈ-డిప్‌లో టోకెన్లు పొందిన భక్తులందరూ నిర్దేశిత సమయంలోనే తిరుమలకు చేరుకోవాలి**

**ఏఐ టెక్నాలజీతో క్యూలైన్ల పర్యవేక్షణ**

**తిరుమల, మేజర్‌న్యూస్:** వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్లపై మంత్రివర్గ ఉప సంఘం సమీక్షలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాల మేరకు డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు నిర్వహించనున్న వైకుంఠ ద్వార దర్శనాల్లో సామన్యులకే పెద్దపీఠ వేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలియజేశారు. తిరుమలలోని అన్నమయ్య భవన్‌లో సోమవారం వైకుంఠ ద్వార దర్శనాల ఏర్పాట్లపై ప్రభుత్వం నియమించిన ముగ్గురు మంత్రుల ఉప సంఘంలోని రాష్ట్ర హెూంశాఖ మంత్రి అనిత, రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ లతో కలిసి ఆయన టీటీడీ, జిల్లా, పోలీసు ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. పదిరోజుల్లో 182గంటల దర్శన సమయంలో 164 గంటలు అంటే దాదాపు 90శాతం సామాన్యులకే కేటాయింపు.పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు పటిష్ట ఏర్పాట్లు. తొలి మూడు రోజుల దర్శనాలకు 27 రాష్ట్రాల నుండి 23.64 లక్షల మంది ఈ-డిప్‌కు నమోదు.1.89 లక్షల మంది సామాన్య భక్తులకు ఈ-డిప్ ద్వారా టోకెన్ల కేటాయింపు. భక్తులు ఏరోజు, ఏ సమయానికి దర్శనానికి రావాలో సమాచారం అందజేత. టోకెన్ లేని భక్తులు జనవరి 2 నుండి 8వ తేది వరకు సర్వ దర్శన క్యూలైన్ ద్వారా వైకుంఠ ద్వార దర్శనాలకు అవకాశం. స్వామివారి దర్శనాలకు విచ్చేసే భక్తులకు విరివివిగా అన్నప్రసాదాలు, తాగు నీరు, తదితర సదుపాయాలు. ఏఐ టెక్నాలజీతో క్యూలైన్ల పర్యవేక్షణ, భక్తుల సంఖ్య, వేచి ఉండే సమయాన్ని అంచనా వేస్తూ క్యూలైన్ల నిర్వహణ. పోలీసులు, టీటీడీ విజిలెన్స్ సమన్వయంతో భక్తులకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు.అన్ని వర్గాల భక్తులను దృష్టిలో ఉంచుకుని సంయమనంతో స్వామివారిని దర్శించుకోవాలని భక్తులకు విజ్ఞప్తి.భక్తులకు పూర్తిస్థాయిలో సంతృప్తి కలిగేలా నిబద్ధతతో సేవలు అందించాలని సిబ్బందికి సూచన. ఈ సమావేశంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు, ఈఓ అనిల్‌కుమార్ సింఘాల్, దేవాదాయశాఖ సెక్రటరీ హరిజవహర్ లాల్, అదనపు ఈఓ వెంకయ్యచౌదరి, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, సీవీఎస్వో మురళీ కృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116 |
|---|---|

### గూడూరు ను నెల్లూరు జిల్లాలో కలపాలి

## నేడు బంధు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన జేపీసీ నాయకులు

**కోట,మేజర్ న్యూస్:** గూడూరు కేంద్రంగా జిల్లాగా ప్రకటించాలని, లేని పక్షంలో గూడూరు నియోజకవర్గాన్ని నెల్లూరు జిల్లాలో కలపాలని కోట, వాకాడు, చిట్టమూరు మండలాల జేపీసీ నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్ కలవడం జరిగింది. అంతేకాకుండా మంగళవారం బంద్ నిర్వహిస్తున్నట్లు జేపీసీ నాయకులు కలెక్టర్ కు విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు.గూడూరుని జిల్లా చేయడానికి గూడూరు ప్రాంతంలో అన్ని రకాల ఆర్థిక వనరులు సిలిక,ఆక్వా,క్వార్జ్, అతిపెద్ద సిటీ క్రిస్ సిటీ, అతి పెద్ద సముద్ర తీర ప్రాంతం, నిమ్మ ఎగుమతులు, త్వరలో రాబోతున్న దుగరాజపట్నం పోర్టు, సాగర మాల, ఇక్కడ అనేక రకాల విద్యాసంస్థలు ఇలా అనేక రకాల ఆర్థిక వనరులు ఉన్న గూడూర్ ని జిల్లాగా ప్రకటించాలన్నారు. లేనిపక్షంలో గూడూరుని నెల్లూరులో కలపాలి ఎలక్షన్ సమయంలో స్వయాన ప్రస్తుత ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి నాటి ప్రతిపక్ష నేత నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ ప్రకారం, అదేవిధంగా యువగళం పాదయాత్ర సమయంలో యువ నేత లోకేష్ బాబు ఇచ్చినటువంటి మాట ప్రకారం గూడూరుని నెల్లూరులో కలపాలి, సామాన్య ప్రజలు జిల్లా రాజధాని అయినటువంటి తిరుపతి పోవడానికి ఎన్నో ప్రయాస కష్టాలు పడుతున్నారు మరి ముఖ్యంగా ఉద్యోగులు బాధలు వర్ణనాతీతం, గూడూరు నియోజకవర్గానికి ఎటువైపు నుంచి చూసుకున్న నెల్లూరుకి కేవలం 70,నుంచి 80 కిలోమీటర్ల డిస్టెన్స్ మాత్రమే ఉంటుందన్నారు. గూడూరు నియోజకవర్గ స్థాయిలో కోటలో అన్ని రాజకీయ పార్టీల కలయికతో, అన్ని ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాలు, దళిత, బహుజన, వెనుకబడిన కుల సంఘాలు, మీడియా,మహిళా సంఘాలు,మత సంఘాలు, విద్యార్థి సంఘాలు, వ్యాపార సంఘాలు, కార్మిక సంఘాలుతో ప్రతి ఒక్కరు పాల్గొని తమ మద్దతు తెలిపి బందుకు సహకరించాలని కోరారు.

## కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో ఘనంగా జాతీయ గణితశాస్త్ర దినోత్సవం

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో జాతీయ గణితశాస్త్ర దినోత్సవంను హ్యుమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగం అద్వర్యంలో డిసెంబర్ 22 న సోమవారం నాడు అత్యంత ఘనంగా, విద్యార్థుల్లో జ్ఞానోత్సాహాన్ని పెంపొందించే విధంగా నిర్వహించబడింది. ఈ విశిష్ట కార్యక్రమానికి బిసిఎన్ విద్యా సంస్థల అధినేత డా. బి. సి. నాగరాజ్ ముఖ్య అతిధిగా హాజరై



కార్యక్రమానికి ప్రత్యేక శోభను చేకూర్చారు.ఈ సందరరేగా డా. బి. సి. నాగరాజ్ మాట్లాడుతూ, తన అసాధారణమైన గణిత మేధస్సుతో భారతీయ గణిత ప్రతిభను ప్రపంచ పటంపై నిలిపిన మహానుభావుడు గణితశాస్త్ర పితామహుడు శ్రీ శ్రీనివాస రామానుజన్ అని కొనియాడారు.అలాంటి మహా గణితజ్ఞుని జన్మదినాన్ని జాతీయ గణితశాస్త్ర దినోత్సవంగా జరుపుకోవడం ప్రతి భారతీయునికి గర్వకారణమని తెలిపారు. విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ ని ఆదర్శంగా తీసుకుని, కష్టపడి అధ్యయనం చేస్తూ పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించుకో వాలని సూచించారు. పరిమిత వనరులు, అధికారిక విద్యా అవకాశాలు లేకపోయినా, కేవలం తన సంకల్పబలం, ఆసక్తి, పట్టుదలతో గణితంలో అపూర్వమైన పరిశోధనలు చేసి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన రామానుజన్ జీవితం విద్యార్థులకు ఎప్పటికీ సూర్తిదాయకమని అన్నారు. గణితశాస్త్రంలో ఆయన చేసిన పరిశోధనలు విద్యార్థులు, పరిశోధకులలో కొత్త ఆలోచనలకు దారితీసాయని తెలిపారు.జాతీయ గణితశాస్త్ర దినోత్సవం జరుపుకోవడం వెనుక ఉన్న ప్రధాన లక్ష్యం గణితశాస్త్ర ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేయడం మాత్రమే కాకుండా, గణితం పై ఉన్న భయాన్ని తొలగించి, సానుకూల దృక్పథాన్ని పెంపొందించడం అని వివరించారు. అదే విధంగా, శ్రీనివాస రామానుజన్ తన జీవిత చరమాంకంలో రచించిన మ్యాజిక్ స్క్వేర్లు, ప్యూర్ మాథ్స్కు చెందిన నెంబర్ థియరీ, మాక్ థీటా ఫంక్షన్స్ వంటి పరిశోధనలు గణిత ప్రపంచంలో విప్లవాత్మక మార్పులకు దారితీశాయని తెలిపారు. వీటి ఆధారంగానే ఆధునిక శాస్త్రంలో స్ట్రింగ్ థియరీ, క్యాన్సర్ పరిశోధనలు వంటి అనేక రంగాలలో ఇప్పటికీ పరిశోధనలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమం చివరగా డా. బి. సి. నాగరాజ్ శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందరరేగా విద్యార్థులకు రామానుజన్ జీవిత చరిత్ర మరియు పరిశోధనలను తెలియజేసే డాక్యుమెంటరీ ప్రదర్శించబడినది. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎస్. సుధాకరబాబు, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎస్.భాస్కరన్, ఆర్, డి డైరెక్టర్ డా.జీ.ఎన్ . కోదండరామయ్య, హ్యుమానిటీస్ , సైన్సెస్ విభాగాధిపతి జె.మాధవన్ వివిధ విభాగాధిపతులు విభాగాధిపతి డా.సి.జీ.శరవణ, అధ్యాపకులు పి.ఆర్.ఓ ప్రవీణ్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటు చోరీపై కూటమి నాయకులు మాట్లాడటం హాస్యాస్పదం

### -పిసిసి డెలిగేట్ యార్లపల్లి గోపి గౌడ్

**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** ఓట్ చోరీపై తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు,టిడిపి,బిజెపి,జనసేన పార్టీల నాయకులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని, గుమ్మడికాయల దొంగ ఎవరంటే కూటమి నేతలు భుజాలు తడుముకుంటున్నారని పిసిసి డెలిగేట్,తిరుపతి సిటీ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు యార్లపల్లి గోపి గౌడ్ అన్నారు.సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ మాజీ అధ్యక్షుడు రవితో కలిసి మాట్లాడారు.బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత, ప్రజాస్వామ్యాన్ని, న్యాయ వ్యవస్థను,భారత ఎన్నికల కమిషన్ ను సర్వ నాశనం చేశారని విమర్శించారు.ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగాలని,పారదర్శకత ఉండాలని,ప్రతి ఓటరు నిరరయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలనే దృఢ సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిందన్నారు. కానీ 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి వ్యవస్థలను మేనేజ్ చేసి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందన్నారు.రాష్ట్రంలో కూటమి పార్టీల నాయకులకు నెహ్రూ,ఇందిరా గాంధీని,రాహుల్ గాంధీని విమర్శించే అర్హత లేదన్నారు.2019లో ఏపీలో అధికారం కోల్పోగానే,ఆనాడు చంద్రబాబు నాయుడు ఈవీఎంలు ట్యాంపరింగ్ జరిగిందని గగ్గోలు పెట్టారని,అఖిలపక్షంతో కలిసి ఫిర్యాదు కూడా చేశారని గుర్తు చేశారు. తెలంగాణ లో బిజెపికి 8 మంది ఎంపీలు ఉన్నారని, కాంగ్రెస్ పార్టీకి కూడా




ఎనిమిది మంది యంపీలు ఉన్నారని,ఇటీవల బ్యాలెట్ పేపర్ తో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే, వందలోపు సీట్లు బిజెపికి వచ్చిందన్నారు.చాలాచోట్ల బిజెపి బలపరిచిన అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కలేదన్నారు. బిజెపికి ఎన్నికల కమిషన్ ఏజెంట్ గా మారిందని, భారత ఎన్నికల కమిషన్ కార్యాలయం పేరును, బిజెపి ఎన్నికల కమిషన్ కార్యాలయంగా బోర్డు పెట్టుకోవాలన్నారు. 2014 లో బిజెపి అధికారంలో వచ్చినప్పటి నుంచి దేశంలో అవినీతి బాగా పెరిగిపోయిందన్నారు. కూటమి ప్రభుత్వంలో జరిగిన అవినీతిపై చర్చించేందుకు కూటమి నాయకులు సిద్ధమా! అని సవాల్ విసిరారు. దేశంలో వందల సంఖ్యలో ప్రఖ్యాతగాంచిన ప్రముఖ విద్యా సంస్థ లను ఏర్పాటు చేసింది కాంగ్రెస్. వైద్య సంస్థలు, ఆస్పత్రులు, జాతీయ ఉద్యానవనాలు, విమానాశ్రయాలు, ఓడరేవులు నిర్మించిన పార్టీ కాంగ్రెస్. విద్యార్థులకు స్కాలర్షిప్లు, హాస్టల్లో, మెస్ బిల్లులు ఇచ్చామన్నారు. పల్లె పల్లెలో బడులు కట్టించింది, ప్రతి ఇంటికీ కరెంట్ ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనన్నారు.బిఎస్ఎన్ఎల్, పోస్టల్, ఎల్ఐసి,రైల్వే శాఖలలో కోట్లాది మందికి ఉద్యోగాలు ఇచ్చింది కాంగ్రెస్. ప్రభుత్వ రంగ సంస్థలను,ఆస్తులను అమ్మకానికి పెట్టిన ఘనత బిజెపికే దక్కిందన్నారు.ఈ విలేకరులు సమావేశంలో కాంగ్రెస్ నాయకులు రవి, వెంకటేష్ గౌడ్,నాగరాజు యాదవ్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం యాదావిధంగా కొనసాగించాలి

**నగరి, మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ పిలుపుమేరకు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఉపన్యా ఉపాధి హామీ పథకం చట్టంలో మార్పు వ్యతిరేకిస్తూ నగిరి అంబేద్కర్ విగ్రహం దగ్గర సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలం అధ్యక్షతన నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ పార్టీ నగరి నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును బిజెపి మోడీ ప్రభుత్వం మార్చడానికి వ్యతిరేకంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం అనంతరం జీవో ప్రతులను దగ్ధం చేయడం జరిగింది. గతంలో యూపీఐ ప్రభుత్వం ఉన్నప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో పనులేను కొండ లేకుండా పట్టణాలకు వలసలు పోతున్న సందరరేగా అప్పట్లో కార్మిక కమ్యూనిస్టు పార్టీ ప్రజలతో కలిసి పోరాటాలు చేసి గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని చట్టం చేయడం జరిగింది దీనివలన గ్రామాల్లో పట్టణాలకు వలస తగ్గి సొంత గ్రామాల్లోనే పనులు చేసుకుని జీవించడానికి మరియు వ్యవసాయానికి ఈ, భూగరే జలాలను పెంచుకోవడానికి ఈ పథకం ఉపయోగపడుతుంది అలాంటి పథకాన్ని సంవత్సరానికి ?200 రోజులు పని కల్పించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజుకు 500 రూపాయలు ఇవ్వాలని పోరాటం చేస్తున్న సందరరేగా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో గ్రామీణ ప్రాంతాల్లో ఈ పథకం వలన జాతీయ స్థాయిలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు పెట్టడం జరిగింది స్వతంత్ర పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహాత్మా గాంధీ మన భారత దేశ జాతిపిత పిలవబడే ఆయన పేరును మార్చడాన్ని కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది మతోన్మాద బీజేపీ పార్టీ జి రామ్ జి పేరుతో చట్టాన్ని తీసుకొచ్చి కేంద్రం నిర్వహిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని నెరవేరియం చేస్తూ పని దినాలు 120 కి పెంచుతూ అదేవిధంగా వాళ్లకి ఇచ్చే దినసరి వేతనంలో కేంద్రం 60 శాతం రాష్ట్రం 40 శాతం డబ్బులు చెల్లించాలని చట్టం చేయడానికి రాష్ట్రాల్ని ఆర్థికంగా ఇబ్బంది పెట్టడమే జరుగుతుంది కావున పాత ఉపాధి హామీ పథకాన్ని మాత్మ గాంధీ పేరుపైన కొనసాగించాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తున్నది. భారతదేశ స్వాతంత్ర్య పోరాటం ఉద్యమంలో బ్రిటిష్ వారితో పోరాటం చేసి ప్రజలతో మమేకమై జాతిపిత అనే బిరుదుని సాధించిన మహాత్మా గాంధీ పేరును మార్చి వి. బి. జి. రాంజీ అనే పేరు పెట్టడం దుర్మార్గపు చర్యని తీవ్రంగా ఖండించారు కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరు మార్చడాన్ని ఉపసంహరించకపోతే ప్రజలే తగిన గుణపాఠం చేపతారని హెచ్చరించారు. సమావేశంలో ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కోదండయ్య పట్టణ కార్యదర్శులు వేలన్ సిపిఐ పట్టణ నాయకులు భాషా ప్రజాసంఘాల నాయకులు యేసయ్య సురేష్ ముత్తు నాగూర్ ఏసుదాస్ మునిరాజు మనీ కార్యకర్తలు పాల్గొన్నారు.







## జెఎసికి మద్దతుగా ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ యునైటెడ్ ఫోరం

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరును జిల్లా కేంద్రంగా ప్రకటించాలని సాగుతున్న ఆదందోళనకు ఆలిండియా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ జాతీయ అధ్యక్షులు డేగా సంఘీభావం ప్రకటించారు. సోమవారం గూడూరు పట్టణంలోని పెద్ద మసీదు నుండి ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ యునైటెడ్ ఫోరం ఆధ్వర్యంలో 500 మందికి పైగా కమిటీ సభ్యులు మరియు విద్యార్థులతో గూడూరును జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేస్తూ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గూడూరును జిల్లా చేయాలని లేదా నెల్లూరు జిల్లాలో కలపాలన్న నినాదాలతో పట్టణం మారుమోగింది. టవర్ క్లాక్ సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు. ఫోరం ఉపాధ్యక్షులు అర్థ నగ్నంగా తల్లకిందులుగా నిల్చుకొని వినూత్న శీర్షసనంతో నిరసన తెలియజేశారు. అనంతరం జెఏసీకి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఫోరం జాతీయ అధ్యక్షులు డేగ రవి రాఘవేంద్ర మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం ప్రజల అభిప్రాయాలను తెలుసుకోకుండా అస్తవ్యస్తంగా గూడూరును తిరుపతి జిల్లాలో కలిపి ప్రజలను ఇబ్బందులకు గురి చేశారన్నారు. ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబులు గూడూరును నెల్లూరులో కలుపుతామని హామీ ఇచ్చారని హామీని నెరవేర్చాలని లేకపోతే ప్రజల అభిమానాన్ని పొందలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో జెఏసి కన్వీనర్ దశరథరామిరెడ్డి, ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు కుడుముల సుబ్బారావు, మాకాని వెంకటేశ్వర్లు, ప్రింట్ మీడియా ప్రతినిధులు జమాల్, ఉడతా శరత్ యాదవ్, మల్లవరపు కోటేశ్వరరావు, ఫోరమ్ సభ్యులు దయాసాగర్,క్రాంతి కుమార్ నాగార్జున, అయ్యప్ప, మణి, కుంచం వేమయ్య, ఫోరం మహిళా అధ్యక్షురాలు సాంబమ్మ, చిల్లకూరు అరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.




## ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్పెషల్ క్యాంప్

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:** ద్రావిడ విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ డా. ఎస్. హేమలత ఆధ్వర్యంలో సోమవారం నాడు యామగాని పల్లెలో రెండో రోజు స్పెషల్ క్యాంప్ నిర్వహించారు. యామగాని పల్లి గ్రామంలో పరిసరాలు పరిశుభ్రతలో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నట్టు డా. ఎస్ హేమలత తెలిపారు. డా. రామానుజన్ మ్యాథమెటిక్స్ డే సందరరేగా రామానుజన్ చేసిన సేవలను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యమగాని పల్లి సచివాలయ సెక్రెటరీ బాబు , డా. మారియప్పన్, వాసు, తమిళ శాఖ పరిశోధక విద్యార్థులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ డా. ఎస్. హేమలత పాల్గొన్నారు. వివిధ శాఖలకు చెందిన విద్యార్థులు, వాలంటీర్లు పాల్గొన్నారు.



## 138వ గణిత దినోత్సవంను ఘనంగా నిర్వహించిన ద్రావిడ విశ్వవిద్యాలయం

**గుడిపల్లి, మేజర్ న్యూస్:** ప్రసిద్ధ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందరరేగా డిసెంబర్ 22 సోమవారం నాడు జాతీయ గణిత దినోత్సవాన్ని ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపకులపతి ప్రొ. ఎం దొరస్వామి, రిజిస్ట్రార్ ప్రొ. వి. కిరణ్ కుమార్, డీన్ అకడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ కే.శ్యామల , కీ నోట్ స్పీకర్ ప్రొఫెసర్ యశోద, యుజి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయవర్ధని, వైస్ ప్రిన్సిపల్ హరికృష్ణ పాల్గొన్నారు. ఈ సందరరేగా ఉపకులపతి ఆచార్య ఎం దొరస్వామి గణిత దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని పిల్లలకు తెలిపారు అదేవిధంగా రిజిస్టార్ గారు మాట్లాడుతూ 1729 నంబర్ యొక్క ప్రాముఖ్యతని పిల్లలకు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని డిపార్ట్మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ హెడ్ ఇంచార్జ్ డా. డి సునీత, మరియు డా. శ్వేత, విద్యార్థిని విద్యార్థులు ఘనంగా నిర్వహించారు.

## బస్సు గూడూరు ప్రాంత ప్రజలకు సౌకర్యం

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు ప్రాంత ప్రజలకు అనువుగా ఏర్పాటు చేసిన ట్రావెల్ బస్సును అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ తెలిపారు. జాతీయ రహదారిపై బూధనం వద్ద ఉన్న ఎ 5 హెూటల్ వద్ద గూడూరు నుండి బెంగళూరు వెళ్ళే ట్రావెల్ బస్సును ఆయన ప్రారంభించారు. అత్యాధునిక వసతులతో ప్రయాణికుల భద్రతే పరమావధిగా బస్సును ఏర్పాటు చేశారన్నారు. ఈ బస్సు ఏర్పాటుతో గూడూరు నుంచి నిత్యం బెంగళూరుకు వెళ్లే బస్సు పట్టణంలో నుంచి వెళుతుందని దీంతో ఇప్పటి వరకు జాతీయ రహదారిపైకి వెళ్లి అర్ధ రాత్రి వరకు వేచి ఉండి వెళ్లే పరిస్థితి తప్పుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు జనార్దన్ రెడ్డి, రోహిణి, కనుమూరు హరిచంద్రా రెడ్డి, ఎల్లసిరి గోపాల్ రెడ్డి, కోదండరామయ్య, బిల్లు చెంచు రామయ్య, అబ్దుల్ రహీం, మస్తాన్‌నాయుడు, ఇజ్రాయేల్‌కుమార్, చంద్రమౌళినాయుడు, మస్తాన్‌నాయుడు, బద్రి గిరి, దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, చిరంజీవి, లీలావతి, ప్రవీణ్ రెడ్డి, కీరవాణి, తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు చివరి రోజు

**తిరుపతిరెవెన్యూ, మేజర్‌న్యూస్:** బంజారా జన్‌సంగ్ సంస్థ ఆధ్వర్యంలో తిరుపతి మహానగరంలో అన్నమయ్య సర్కిల్ కూడలి దగ్గర గిరిజన భవనంలో జాతీయ సాంస్కృతిక ఉత్సవాలు మూడు రోజులు భాగంలో మూడవ రోజు ఘనంగా సంస్థ అధ్యక్షులు మూడే హరి చౌహాన్ నాయక్‌ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. హరి చౌహాన్ నాయక్ మాట్లాడుతూ మన భారతదేశంలో సంస్కృతి సాంప్రదాయాలకు చాలా గొప్పవని, మరియు సంస్కృతిసాంప్రదాయం నుంచి మనం ఎంతో నేర్చుకోవచ్చని, భారత దేశంలో ఎన్నో విషయాలు సంస్కృతి సాంప్ర దాయాల నుంచే పుట్టినవి అని తెలియజేస్తున్నాను. ఈ కార్యక్రమంలో బంజారా యొక్క సంస్కృతి సాంప్రదాయాల కోయ నృత్యం, దింసా నృత్యం, కథాకళి నృత్యం, కొండరెడ్ల నృత్యం కళ్యాణం ,మరియు కథాకళి కోలాటాలు, మొదలైన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా గిరిజనుల పెద్దలు, గిరిజన సీనియర్ నాయకులు ప్రియాంక నాయక్, వెంకటరమణ నాయక్, శివా నాయక్ ,వెంకటేష్ నాయక్, వినోద్ రాథోడ్, ప్రియాంక నాయక్ ,సౌందర్య నాయక్ ,యతేష్ రాజ్ ,రమేష్ బాబు గిరిజన నాయకులు, కళాకారులు కవులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.





## ఉమ్మడి జిల్లాలో పిఎసిఎస్ ఉద్యోగులు సమస్యలు పరిష్కరించండి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సొసైటీ ఎంప్లాయిస్ యూనియన్ సోమవారం రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు ఉమ్మడి జిల్లాలోని సహకార సంఘం ఉద్యోగస్తులు అందరూ చిత్తూరు డిసిసిబి హెడ్ ఆఫీస్ లో సమస్యలు పరిష్కారం కొరకు ఉమ్మడి జిల్లా అందరు కలిసి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్, సీఈఓకి మెమొరాండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిరంజీవి రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, వేమాలయ, కోటిరెడ్డి, ఉమ్మడి జిల్లాలో సహకార సంఘ సిబ్బంది పాల్గొని ధర్నాను విజయవంతం చేశారు.

## నిరుపేదల భూ సమస్యలపై తహిసిల్దార్‌కు వినతి

**గూడూరు, మేజర్‌న్యూస్:** గ్రీవెన్స్ డే సందర్భంగా గూడూరు మండలంలోని ఎస్సీ ఎస్టీ కులాలకు సంబంధించి, ఇంటి నివేశ స్థలాలు, భూ సమస్యలు పై తహసిల్దార్‌కు వినతి పత్రం అందించారు.సోమవారం విజిలెన్స్ , మానిటరింగ్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ సభ్యులు యేసుపాకు పెంచలయ్య ఆద్వర్యంలో సమస్యలపై తాసిల్దార్ ని కలసి వివరించారు. పేదల సమస్యల గురించి వివరించి న్యాయం చేయాలని తాసిల్దార్‌ని కోరడం జరిగింది. తప్పకుండా ఇంటి నివేశ స్థలాలు మంజూరు చేస్తామని, అలాగే ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ ద్వారా అసైన్మెంట్ కమిటీలో పెట్టి భూముల పట్టాలు కూడా మంజూరు చేయిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు హరినాథ్ రెడ్డి బాధితులు ఉన్నారు.



## రేస్ స్కూల్ నందు జాతీయ గణిత దినోత్సవం

**చిల్లకూరు మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం చింతవరం గ్రామంలోని "రేస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్" నందు గణిత మేధావి అయిన శ్రీనివాస రామానుజన్ యొక్క జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు వివిధ మ్యాథమెటిక్స్ ఎగ్జిబిట్స్ ని ప్రదర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ యల్లసిరి బాలచెన్నయ్య మాట్లాడుతూ... విద్యార్థులకు శ్రీనివాసన్ రామానుజన్ గణిత శాస్త్రానికి చేసిన కృషిని, అయిన కనిపెట్టిన ఇన్ఫినిటీ థియరీ గురించి, రామానుజన్ నంబర్ 1729 గురించి వివరించారు.శ్రీనివాసన్ రామానుజన్ ని కనిపెట్టడమే తాను మ్యాథమెటిక్స్ కి చేసిన కృషి అని జి. హెచ్. హార్డీ అనే బ్రిటిష్ మ్యాథమెటీషియన్ అన్నారు.ఈ కార్యక్రమములో పాఠశాల ప్రెసిడెంట్ గుమ్మడి వెంకట సుబ్బయ్య, కరెస్పాండంట్ యల్లసిరి బాలచెన్నయ్య, ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చుతున్న కేంద్ర ప్రభుత్వం

**గూడూరు, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చి పేదల పొట్ట కొట్టడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమా? అని బికెఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ ప్రభాకర్ ప్రశ్నించారు. సోమవారం గూడూరు పట్టణంలో సీపీఐ, బికెఎంయు ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా బికెఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామీణ పేదల జీవన విధానాన్ని పూర్తిగా మార్చిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ (ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్) చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిత్ భారత్-గ్యారెంటీ ఫర్ రోజ్గర్ అండ్ ఆజీవిక మిషన్ బిల్లును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో వేతనాలు నూరు శాతం కేంద్రమే భరించేదని, ఇప్పుడు రాష్ట్రాలపై 40 శాతం భారం వేయడం వల్ల రాష్ట్రానికి సుమారు రూ.ఐదు వేల కోట్ల నిధులు



తగ్గి, పథకం అటకెక్కే ప్రమాదం ఉందన్నారు. సాంకేతికత పేరుతో వేధింపులు, ఆధార్ అనుసంధానం, ఇకెవైసి వంటి కారణాలతో రాష్ట్రంలో ఇప్పటికే 11 లక్షల మంది కార్మికుల పేర్లను తొలగించడం దారుణమని పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకానికి పేరు యధావిధిగా కొనసాగించాలన్నారు. అనంతరం సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి శశి కుమార్ , ఏ. ఐ.టి. యు.సి నియోజక వర్గ అధ్యక్షులు సి వి.ఆర్ కుమార్ మాట్లాడుతూ నెట్వర్క్ సమస్య వల్ల వేతనాలు రాక కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఈ బిల్లును వ్యతిరేకించాలని ఎంపిలను కోరారు.. పేదల బతుకుదెరువును దెబ్బతీసే కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ పోకడలపై పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం బి. కె. ఎం. యు నియోజకవర్గ కార్యదర్శి శ్రీనివాసా మూర్తి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పేరు మార్పు చేయడం బాధాకరం అన్నారు .కేంద్ర ప్రభుత్వం ఒంటెద్దు పోకడలను విరమించుకోవాలని , అదేవిధంగా పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్ , ఏ. ఐ. టి. యు.సి నియోజవర్గ కార్యదర్శి నారాయణ, ఏ. ఐ. వై.ఎఫ్ నాయకులు సునీల్, కన్నా సుబ్రమణ్యం, రఘురామయ్య, యాకోబు, సంపూర్ణమ్మ, నరసింహులు శెట్టి,యశ్వంత్, షణ్ముఖ సుందరం, తదితరులు పాల్గొన్నారు.


# వైకుంఠ ద్వార దర్శనాల్లో స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వండి

## మంత్రులకు కాంగ్రెస్ నేతల వినతి సానుకూలంగా స్పందించిన రాష్ట్ర మంత్రులు



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** తిరుమలలో వైకుంఠ ఏకాదశి ద్వాదశి పర్వదినాలలో వైకుంఠ ద్వార ప్రవేశానికి స్థానికులకు రోజుకు 20వేల మందికి అవకాశం కల్పించాలని రాష్ట్ర హోమ్ మినిస్టర్ అనిత, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామ్ నారాయణ రెడ్డి, రెవెన్యూ మినిస్టర్ అనగాని సత్య ప్రసాద్ లను కాంగ్రెస్ పార్టీ నేతలు కలసి వినతిపత్రం అందించారు. తిరుమలలోని అన్నమయ్య భవన్లో సోమవారం తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొడపేరు చిట్టిబాబు పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ ఐరాల లోకేష్ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జ్ తలప దామోదర్ రెడ్డి, ఎస్టి విభాగం అధ్యక్షులు జ్యోతీశ్వర్ నాయక్, తిరుపతి జిల్లా కార్యదర్శి సురేందర్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దిన్నే మల్లికార్జున్, తిరుపతి నగర ప్రధాన కార్యదర్శి ఆమూరి క ృష్?మూర్తి తదితరులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గొడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ వైకుంఠ ద్వార దర్శనం తిరుపతి స్థానిక ప్రజలకు ఎంతో పవిత్రమైనదిగా భావిస్తారని చెప్పారు. టిటిడి నిర్వహించిన లక్కీ డిప్ ద్వారా కేవలం 100 మంది స్థానికులకు కూడా వైకుంఠ ద్వార దర్శనం లభించలేదని వివరించారు. వైకుంఠ ఏకాదశి నాడు శ్రీ వేంకటేశ్వర స్వామిని గోవింద మాల ధరించిన భక్తులు దర్శించుకోవడానికి అలాగే స్థానిక ప్రజలు కూడా అత్యంత ప్రాధాన్యత ఇస్తారని అన్నారు. టిటిడి తీసుకున్న తాజా నిర?యంతో స్థానికుల్లో తీవ్ర నిరాశ, ఆవేదన కలుగుతోందని చెప్పారు. తిరుపతి, శ్రీకాళహస్తి, చంద్రగిరి నియోజకవర్గాల్లోని స్థానికులకు టీటీడీ కల్పించిన అవకాశంతో ఎక్కువమందికి వైకుంఠ ద్వార దర్శనం లభించదని చెప్పారు. ఈ నేపథ్యంలో స్థానిక ప్రజలకు రోజుకు 20వేల మందికి దర్శన సౌకర్యం కల్పించాలని లేనిపక్షంలో ప్రజలు తీవ్ర ఆగ్రహానికి గురయ్యే అవకాశం ఉందని ఆయన అన్నారు. దీనిపై మంత్రులు స్పందిస్తూ ఎట్టి పరిస్థితుల్లోనూ స్థానికులకు ఇబ్బంది లేకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## వెంకటగిరి జగనన్న కాలనీలో దొంగతనం



**వెంకటగిరి, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా వెంకటగిరి జగనన్న కాలనీలో 11 గంటల ప్రాంతంలో మురవనేని వెంకటేశ్వర్లు అను అతని ఇంట్లో దొంగతనం జరిగింది. ఈ నెల 19న వాళ్ల ఊరు వెళ్లి ఈరోజు ఉదయం తిరిగి వచ్చి చూసేసరికి వాళ్ళ ఇంటి తాళాలు పగలగొట్టి లోపల ఉన్న టీవీ గ్యాస్ సిలిండర్ మిక్సీ మరియు కబోర్డ్ సామాన్లు ఉండి మొత్తం సుమారు లక్ష రూపాయలు వరకు చోరీ జరిగినట్లు తెలిసింది. ఇటీవల టీచర్స్ కాలనీ నందు దొంగతనం మరువకముందే ఇలా జరగడం ప్రజలకు భయం కలిగించే సంఘటన. వెంకటగిరి పోలీస్ వారు భద్రత పెంచాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్ర స్థాయి వాలి బాల్ అండర్ - 14 విజేత జాస్మిన్ ..



**సూళ్లూరుపేట రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ఉన్న బాలి కొన్నత పాఠశాల లో చదువు కొంటున్న వి. జాస్మిన్, రాష్ట్ర స్థాయిలో డిసెంబర్ 16 నుంచిమూడు రోజుల పాటు బుచ్చిరెడ్డి పాలెం లో నిర్వహించిన వాలి బాల్ అండర్ 14 లో విజయం సాధించడం తో ఆ స్కూల్ పి.డి.లు ప్రశాంతి, మంజుల, ప్రధానోపాధ్యాయురాలు కె. మ ృదుల, అపాధ్యాయులు. అభినందించారు.



## అనుప్పల్లి పంచాయతీని మూడు ముక్కలు చేయకండి

**- వైసిపి మండల అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి**

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రామచంద్రపురం మండలంలోని అనుప్పల్లి పంచాయతీ నీ మూడు ముక్కల చేయరాదని వైసిపి మండల అధ్యక్షులు ఎద్దుల చంద్రశేఖర్ రెడ్డి అనుప్పల్లి పంచాయతీ సర్పంచ్ గోవర్ధన యాదవ్ కోరారు, సోమవారం ఎంపీడీవో కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుప్పల్లి పంచాయతి లోని అన్ని గ్రామాల కు కేంద్ర బిందువుగా ఉందని ప్రజలందరికీ సౌకర్యంగా ఉందన్నారు, అనుప్పల్లి పంచాయితీని విభజించడం ద్వారా అభివ ృద్ధి కుంటుపడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనుపల్లి పంచాయతీలోని బీరమాకుల కండ్రిగ గ్రామాన్ని కొత్త వేప కుప్పం పంచాయతీలో కలపడంతో నెత్త కుప్పం సచివాలయానికి చాలా దూరం వెళ్లాల్సి వస్తుందన్నారు తమ పంచాయతీలోని యధావిధిగా కొనసాగించాలని పంచాయతీ ప్రజలందరూ కోరారు. ఈ కార్యక్రమంలో కానాల శంకర్ రెడ్డి, సుబ్రహ్మణ్యం యాదవ్, భాస్కర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరుని సేవలో వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పైడి అంకయ్య దర్శించుకున్నారు. సోమవారం ఉదయం రాకాలం అనంతరం శ్రీకాళహస్తి వాయు లింగేశ్వరుని శ్రీ జ్ఞాన ప్రసన్నంబికా దేవిని ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ పైడి అంకయ్య జన్మదినం సందర్భంగా దర్శించుకున్నారు. రాబోవు నూతన సంవత్సరంలో ప్రజలందరూ కూడా సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని ఆ దేవుని ప్రార్థించానని తెలిపారు. వారి వెంట సిపిఐ నాయకులు జనాభాల గురవయ్య సుధీర్ మరియు వే ఫౌండేషన్ సభ్యులు ఉన్నారు. వారితోపాటు సినీ నటులు రఘు గారు శ్రీకాళహ స్తీశ్వరుని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం సమయంలో వారు పైడి అంకయ్య గుర్తుపట్టి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# ఎంజీఎం స్కూల్లో గణితశాస్త్ర దినోత్సవం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఎంజీఎం స్కూల్ లో జాతీయ గణిత దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. డిసెంబర్ 22 వతేదీ దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా ఈ జాతీయ గణిత దినోత్సవం ను జరుపుకుంటారు. ఈ సందర్భంగా ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుద్దూరు మయూర్ తమ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు గణితమును ఉపయోగించి ప్లైడ్స్, రకరకాలు క్విజ్ పోటీలు స్టేజ నందు నిర్వ హించినందుకు సంతోషంగా ఉందని ఈ సంద ర్భంగా మాట్లాడుతూ గణితం అన్ని శాస్త్రాలకు తల్లి వంటిది అని గణిత శాస్త్రం లేకుండా ఈనాడు ప్రపంచంలో ఏ రంగంలోనూ ముందంజ వేయ లేము అని ఆర్థికపరమైన సమస్యలు పరిష్కారానికి గణితం ఎంతో ఉపయోగ పడుతుందని, శాస్త్ర,సాం కేతిక రంగాలలో పరిశోధకులకు గణితమే ముఖ్య ప్రాతినిధ్యం వహిస్తుందని గణితం క ృత్రిమ మేధా సంపత్తి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లో బిగ్ డేటా మిషన్ గాను, వాతావరణ మార్పులు, భూమి విస్తీర?తను కొలవడానికి మరియు జనాభా లెక్కలు, పొలిటికల్ గణాంకాలు లెక్కింపు వంటి వివిధ రంగాల్లో, కొత్త పరిశోధనలు సమ స్యలు పరిష్కారానికి గణితమే ప్రధా నం అని అంతేకాకుండా ప్రపం చంలో నలుమూలల గణితం నిరంతనం వ్యాపార రంగాలలో, మనుషులు తమ జీవితాలలో ఆర్థికపరమైన నిర?యాలు తీసుకోవడానికి నిరంతరం గణితమును ఉపయోగిస్తారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుద్దూరు మయూర్, ఎంజీఎం స్కూల్ హెడ్మాస్టర్ మునిరత్నం నాయుడు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాస్ ఆధ్వర్యంలో పశువులకు వైద్య సేవలు



**రేణిగుంట, మేజర్న్యూస్:** రాష్ట్రీయ సేవా సమితి (రాస్) మరియు రాస్ మహిళా జ్యోతి మ్యూచువల్ బెనిఫిట్రస్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం రేణిగుంట మండలం బాలు పల్లి గ్రామం నందు ఉచిత పశు వైద్య శిబిర కార్యక్రమం చేపట్టారు. రాస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వెంకటరత్నం మరియు నాగరాజు ఆదేశాలతో రాస్ మహిళా జ్యోతి పొదుపు సంఘాల కుటుంబ సభ్యుల సౌకర్యార్థం ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ స్రవంతి మరియు రాస్ కెవికె పశు వైద్యాధికారి డాక్టర్ అనూష మొత్తం 72 పశువులకు చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాస్ అధికారులు రవి, రామానుజులు,స్వాతి, నాగమణి, శంకరయ్య, , ఉష, మునిశేఖర్ పాల్గొన్నారు.

## ముచ్చువోలు పాఠశాలలో జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం



**శ్రీకాళహస్తి మేజర్న్యూస్** శ్రీకాళహస్తి మండలం ముచ్చువోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ మేధావి గణిత శాస్త్ర కోవిదుడు శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులు గణిత శాస్త్ర ప్రదర్శనలు నిర్వహించారు. ఇవి పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిరంజీవి మాట్లాడుతూ విద్యార్థులు గణితంలో వారి మేధస్సును వెలికి తీసేలా ప్రదర్శనలు ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమని తెలిపారు. గణిత శాస్త్ర ఉపాధ్యాయిని నిర్మల కుమారి విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ వక్తృత్వ క్విజ్ పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులచే పలు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు డాక్టర్ సుబ్రహ్మణ్యం. శర్మ. నరసింహులు. చంద్ర. నాగరాజు. ప్రగతి స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ చంద్రశేఖర్. విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. వ్యాసరచన వక్తృత్వ క్విజ్ పోటీలు నిర్వహించిన గెలుపొందిన వారికి 30 మంది విద్యార్థులకు మెడల్స్ బహుమతులు సర్టిఫికెట్లు ప్రధానోపాధ్యాయులు చిరంజీవి గణిత శాస్త్ర టీచర్ నిర్మల కుమారి అందించారు.

## ఉగ్రానంపల్లెలో వాటర్ ప్లాంట్ ప్రారంభం

**పెనుమూరు, మేజర్ న్యూస్:** మండలంలోని ఉగ్రనం పల్లె గ్రామంలో నూతనంగా వాటర్ ప్లాంట్ ను జగన్ మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా సోమవారం సర్పంచ్ మురళి కుమార్ రెడ్డి గ్రామస్తులు కలిసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిరవహించి.. పుట్టినరోజు సదర్భంగా గ్రామస్తులు అందరు కలిసి ఉగ్రాణం పల్లె హైస్కూల్ ధగ్గర నూతన వాటర్ ప్లాంట్ ప్రారంబించడం జరిగింది..ఈ కార్యక్రమం లో ధనంజయ రెడ్డి, గుణశేఖర్ రెడ్డి(పిన్నపెద్ద), మురళి కుమార్ రెడ్డి సర్పంచ్,దీరజ్ రెడ్డి ,రాజశేఖర్ రెడ్డి ,కనకరాజులు రెడ్డి,ప్రతాప్ రెడ్డి,రమణారెడ్డి, గోవింద్ రెడ్డి, సాయివినయ్‌రెడ్డి, రాధాకృష్ణరెడ్డి. సాయి, చక్రి ,ప్రవీణ్ గ్రామస్తులు వాటర్‌ప్లాంట్ ప్రారంభోత్సవం లో పాల్గొనాదం జరిగింది.



## ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** మండలంలో జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా రొంపిచెర్ల జడ్పీహెచ్ఎస్ బాయ్స్ హైస్కూల్, ఏపీ ఆదర్శ పాఠశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలను జరిపారు. ఇందులో విద్యార్థులు రకరకాల నమూనాలను ప్రదర్శించి గణితంపై తమకు ఉన్న



మక్కువను చాటుకున్నారు. విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీలలో చురుగ్గా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు గణితం మానవ జీవితంలో ఎంత ప్రాధాన్యత సంతరించుకుందో పిల్లలకు వివరించారు. ప్రిన్సిపాల్ ఎం రెడ్డి ప్రదీప్ మాట్లాడుతూ గణితాన్ని విద్యార్థులు ఇష్టంగా చదవాలని కష్టంగా చదవకూడదని, ప్రతిరోజు గణితాన్ని సాధన చేస్తేనే అది మనకు దగ్గరవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు రఫీ భాష, గణిత ఉపాధ్యాయులు నాగరాజా, లాతాషా, ఉపాధ్యాయులు అమరానాయక్, శ్రీనివాసులు రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## గిరిజనులకి దుప్పట్లు పంపిణీ

**ఏర్పేడు మేజర్‌న్యూస్:** మండలంలోని మోదుగుల పాలెం పంచాయితీ కుమ్మర మిట్ట కండ్రిగ ఎస్టి కాలనీ వాసులకు వే ఫౌండేషన్ వ్యవ స్థాపకులు డాక్టర్ పైడి అంకయ్య జన్మ దినం సందర్భంగా దుప్పట్లు పంపిణీ చేశారు. చలి తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల ఇక్కడి వారు ఇబ్బందులు పడుతున్నారని తెలిసి



దుప్పట్లు పంపిణీచేయడం జరిగిందని పైడి అంకయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి సిపిఐ నాయకులు జనామాల గురవయ్య , ఏఐటిసి మల్లి, సుధీర్ ,వే ఫౌండేషన్ సభ్యులు వినోద్, నాని, అఖిల్, రాకేష్ , ప్రగతి సంస్థ మండల కోఆర్డినేటర్ శిరీష, సిబ్బంది వెంకటేశు, మురగయ్య, మోదుగుల పాల్యం మాజీఉప సర్పంచ్ వార్డు ,మెంబర్ దోర్నాదుల శ్రీనివాసులు ,అంగన్వాడి కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌తో విసుగెత్తిపోతున్న వాహనదారులు

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** సోమవారం వారపుసంత సందర్భంగా రొంపిచెర్ల ప్రజలకు, వాహనదారులు ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుకు ఇరు వైపులా ద్విచక్ర వాహనాలు నిలిపివేయడంతో సాయంత్రం వేళలో స్కూల్ బస్సులు, ఇతర వాహనాల రద్దీ ఎక్కువవుతుంది. కనీసం ప్రజలు



నడిచి వెళ్లడా నికి కూడా ఇబ్బందులు పడుతున్నారని సంబంధిత అధికారులు దృష్టి ఉంచి సమస్యను పరిష్కరించాలని ప్రజలు వాపోతున్నారు.

## బృందావన్ స్కూల్లో గణిత దినోత్సవ వేడుకలు

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** బృందావన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు పాఠశాల ప్రిన్సిపల్ శైలజకుమారి, పాఠశాల డైరెక్టర్ ప్రియ తేజ ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలనతో 20వశతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గొప్పగణిత మేధావులలో ఒకరైన శ్రీనివాసరామానుజ జన్మ దినాన్ని జాతీయ గణిత




దినోత్సవంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని విద్యార్థులు గణితమునకు సంబంధించిన అనేక నాటికలు ,నృత్యాలు, పాటల రూపంలో అద్భుతంగా ప్రదర్శనలు ఇవ్వడం జరిగినది. జ్ఞానాన్ని పరీక్షించడానికి ప్రశ్నోత్తరాల(క్విజ్) కార్యక్రమాన్ని కూడా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక

**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు మండల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ డివిజన్ ఆఫీసు నందు పలమనేరు మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ సంఘ జిల్లా నాయకులు కృష్ణమూర్తి పేర్కొన్నారు. మండల గౌరవ అధ్యక్షులుగా రామచంద్ర, అధ్యక్షులుగా భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా సాలేహ, సహాధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం, రేవతి, కోశాధికారిగా ఆరిఫ్, కార్యదర్శులుగా శేఖర్, దేవి ప్రియ, ఆనందాచారి, ప్రత్యూష, నరేంద్ర,





నాగరాజు, జిల్లా కౌన్సిలర్లుగా హరి కృష్ణ, మంజుల రాణి, షణ్ముగం శెట్టి, రమేష్, మహిళా కన్వీనర్‌గా ఇందిరాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు విద్యాభివృద్ధికి, సంఘఅభివృద్ధికి, ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, పాల్గొన్నారు.

# చట్టాలపై సరియైన అవగాహన కలిగి ఉండాలి

**ప్రజలతో మమేకమై సమస్యలను పరిష్కరించాలి**

**ఫ్రెండ్లీ పోలీస్ సిస్టంను అమలు చేయాలి**

**శిక్షణలో నేర్చుకున్న అంశాలను అమలుచేయండి**

**ఐజి రవి ప్రకాష్**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** రాజ్యాంగంలోని చట్టాలపై సరైన అవగాహన కల్పించుకోవడం ఎంతో అవసరమని ఐజి రవిప్రకాష్ సూచించారు. ప్రజలతో మమేకమై సమస్యను పరిష్కరించే విధంగా ముందుకు పోవాలని, ఫ్రెండ్లీ పోలీసింగ్ సిస్టంలో అమలు చేస్తూ శిక్షణలో నేర్చుకున్న అంశాలను ఎప్పటికప్పుడు ఇంప్లిమెంటేషన్ చేయాలని ఐసి రవి ప్రకాష్ శిక్షణలో ఉన్న పోలీసులకు సూచించారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలోని కల్యాణీ డ్యాం సమీపంలోని పోలీసు ట్రైనింగ్ కళాశాల(పీటీసీ)లో నూతనంగా ఎంపికైన సివిల్ కానిస్టేబుళ్లకు సోమవారం శిక్షణ తరగతులను ప్రిన్సిపల్ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ప్రారంభమైంది. కడప జిల్లా నుంచి 215, గుంటూరు రూరల్ నుంచి 205, కర్నూలు జిల్లా నుంచి 188 మంది సివిల్ కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి





ముఖ్య అతిథిగా ఐజి రవి ప్రకాష్ పాల్గొన్నారు. ముందుగా పీటీసీలో శిక్షణార్థులకు అందిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. సౌకర్యాలపై ప్రిన్సిపాల్ కు తగు సూచనలు చేశారు.కళాశాలలోని ఫైరింగ్ శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ 9 నెలల కాలం పాటు పీటీసీలో శిక్షణ పొందడం జరుగుతుంద న్నారు. ఈ 9 నెలల కాలంలో అన్ని విభాగాలలో శిక్షణ తీసుకోవాల్సి ఉంటుందని, సివిల్‌తో పాటు నేరాలపై అవగాహన, సైబర్ క్రైం, చట్టాలపై అవగాహన తీసుకోవాలన్నారు. నిబద్ధత, నిజాయితీతో విధులను నిర్వహించడం మీఉన్నతికి ఎంతగానో సహకారం అందిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ అంకుఠిత దీక్షతో ఈ 9 నెలల శిక్షణను పూర్తి చేసుకోవాలని, బాధితుడికి అండగా నిలిచేలా పనితీరు ఉండాలన్నారు. పీటిసి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## హెల్మెట్‌తోనే ప్రాణ రక్షణ

**చిత్తూరు(క్రైమ్, మేజర్‌న్యూస్:** చిత్తూరు–తిరుపతి జాతీయ రహదారిపై పోలీసుల అవగాహన చర్యలు చిత్తూరు జిల్లాలో రోడ్డు ప్రమాదాలను




తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడడమే ప్రధాన లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ నిరంతరం పలు రోడ్డు భద్రతా చర్యలను చేపడుతోంది. ఇందులో భాగంగా చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లావ్యాప్తంగా హెల్మెట్ ధారణపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

**పూతలపట్టు పరిధిలో ప్రత్యేక చర్య...** చిత్తూరు సబ్–డివిజనల్ పోలీస్ ఆఫీసర్ టి.సాయినాథ్ పర్యవేక్షణలో, హెల్మెట్ అవగాహన కార్యక్రమంలో భాగంగా చిత్తూరు–తిరుపతి జాతీయ రహదారిపై పూతలపట్టు మండలం పరిధిలోని ఎస్వీసెట్ ఇంజినీరింగ్ కళాశాల సమీపంలో పూతలపట్టు పోలీస్ ఇన్స్పెక్టర్ డి.గోపి ఆధ్వర్యంలో హెల్మెట్ ధారణపై ప్రత్యేక ఫ్లెక్స్ బ్యానర్‌ను ఏర్పాటు చేశారు.

**తల గాయాలే ఎక్కువ ప్రాణ నష్టానికి కారణం...** ఇన్స్పెక్టర్ డి.గోపి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా తల గాయాల వల్లే ప్రాణ నష్టం సంభవిస్తోందన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం ద్వారా ఈ ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని స్పష్టం చేశారు. హెల్మెట్ అనేది కేవలం చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా, వ్యక్తిగతభద్రతకు సంబంధించిన అత్యంత కీలకమన్నారు.

**పిలియన్ రైడర్లకూ హెల్మెట్ తప్పనిసరి...** వాహనం నడిపే వ్యక్తితో పాటు వెనుక కూర్చునే పిలియన్ రైడర్లు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఇన్స్పెక్టర్ సూచించారు. నిర్లక్ష్యం చిన్న ప్రమాదానికే పెద్ద విషాదంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు.

**రద్దీ రహదారిపై అవగాహన లక్ష్యం...** చిత్తూరు–తిరుపతి జాతీయ రహదారి జిల్లాలో అత్యంత రద్దీగా ఉండే మార్గాల్లో ఒకటైనందున, ఈ ప్రాంతంలో ప్రయాణించే ప్రజల్లో రోడ్డుభద్రతపై అవగాహన పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ ఫ్లెక్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**పోలీసులకు ప్రజల సహకారం అవసరం...** జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ హెల్మెట్ అవగాహన కార్యక్రమానికి ప్రజలు సంపూర్ణ సహకారం అందించి, రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించి తమ ప్రాణాలను తామే కాపాడుకోవాలని పోలీస్ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## ఆందోళనకర స్థాయిలో దళితులపై పెరిగిన దాడులు-జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు

**రాష్ట్రంలో జరిగే అన్యాయాలపై పోరాటం ఆగదు**

**ఎంపీ మద్దిల గురుమూర్తి**

**తిరుపతి, రెవెన్యూ, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో దళితులపై దాడులు, అణచివేత చర్యలు ఆందోళనకర స్థాయిలో పెరిగిపోతున్న పరిస్థితులపై జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు రామచందర్ పత్రికాముఖంగా స్పందించారు. ఆయన తెనాలిలో దళితుడిపై పోలీసులు పాశవికంగా దాడి చేసిన అంశాన్ని సుమోటోగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా ఈ అంశంపై వైసీపీ ఎంపీ మద్దిల గురుమూర్తి స్పందిస్తూ జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడే సీరియస్‌గా స్పందించడం చూస్తుంటే కూటమి ప్రభుత్వం ఏర్పాడ్డాక రాష్ట్రంలో పరిస్థితి ఎంత తీవ్రంగా మారిందో అర్థం చేసుకోవాలన్నారు. దళితులపైనే దాడులు చేసి వారిపైనే కేసులు పెడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అన్యాయాన్ని ప్రశ్నించిన వారిపైనే అక్రమ కేసులు బనాయించి, జైల్లో వేసి వేధిస్తున్నారని మండిపడ్డారు. చుండూరు, కారంచేడు, తెనాలి, చీరాల వంటి అనేక వరుస సంఘటనల్లో దళితులపై దాడులు జరిగాయని పేర్కొన్నారు. తమ నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బాధితులకు అండగా ఉంటుందని, జాతీయ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా కమిషన్లు, మానవ హక్కుల కమిషన్‌ల దృష్టికి రాష్ట్రంలో జరిగే అన్యాయాలను ఎప్పటికప్పుడు తీసుకువెళుతూనే



ఉంటామని స్పష్టం చేశారు. దళితుల భూములు లాక్కోవడం వంటి అంశాలపై మొత్తం 86 కేసులు నమోదయ్యాయని, వాటిపై విచారణ జరుగుతుందని, ముఖ్యంగా అమరావతి ప్రాంతంలో భూములు లాక్కోవడం, కౌలు ఇవ్వకపోవడం వంటి అంశాలపై కేసులు ఎస్సీ కమిషన్ వద్ద పెండింగ్‌లో ఉన్నట్లు స్వయానా జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు తెలపడం, రాష్ట్రంలోని దారుణ పరిస్థితులకు అద్దం పడుతోందని ఎంపీ ఆందోళన వ్యక్తం చేశారు. దళితులపై దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జాతీయ ఎస్సీ కమిషన్‌ను, కేంద్ర ప్రభుత్వాన్ని వైఎస్సార్ కాంగ్రెసు పార్టీ తరపున ఎంపీ గురుమూర్తి డిమాండ్ చేశారు.

# ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్తలలో శ్రీనివాస రామానుజన్ ఒకరు

## గణిత ఉపాధ్యాయురాలు రమ

**పలమనేరు మేజర్‌న్యూస్:** 20వ శతాబ్దంలో భారతదేశానికి చెందిన ప్రపంచ ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్తలలో శ్రీనివాస రామానుజన్ ఒకరని జిఎల్ఎస్ ఫారం జడ్పీ హైస్కూల్ గణిత శాస్త్ర ఉపాధ్యాయురాలు రమ అన్నారు. జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండలంలోని జిఎల్ఎస్ ఫారం జడ్పీ హైస్కూల్ లో ఘనంగా జరిపారు. ఉదయం పాఠశాల



ప్రార్థన సమయంలో శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి హెచ్ఎం విజయశేఖర్, గణిత ఉపాధ్యాయురాలు రమ ల ఆద్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. పిదప సమావేశం లో గణిత ఉపాధ్యాయురాలు రమ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.... 20వ శతాబ్దంలో గణిత మేధావులలో శ్రీనివాసన్ ఒకరుగా ప్రత్యేక గుర్తింపు పొందారన్నారు. ప్రకృతి సిద్ధంగా 10 సంవత్సరాల వయస్సులోనే శ్రీనివాసన్ గణితం పట్ల ప్రతిభ కనబరచారన్నారు. ఆ వయస్సులో ఎస్ఎల్ లోని త్రికోణమితి మీద రాసిన పుస్తకాలను వంటపట్టించుకొన్నారన్నారు. పదమూడు సంవత్సరాలకు ఆ పుస్తకాన్ని ఔపోసన పట్టడమే కాకుండా తన సొంత సిద్ధాంతములు కూడా రూపొందించారన్నారు. తమిళనాడు రాష్ట్రం కుంభకోణంలో జన్మించిన శ్రీనివాస రామానుజన్ దక్షణ భారతదేశానికే కాకుండా చివరికి ఇతరదేశాలలోనూ గణిత శాస్త్రవేత్తల మేధావుల జాబితాలో మొదటి స్థానంలో చేరారన్నారు. అటువంటి మహనీయుడి జన్మదినోత్సవమును జరుపుకోవడం ఎంతో సంతోషంగా వుందన్నారు. ఈ సందర్భముగా ఆ పాఠశాలలో విద్యార్థులకు గణిత శాస్త్రం ప్రదర్శన, క్విజ్ లు, గణిత పద్యాలు, గణిత పాటలు, గణిత నృత్యాలు వంటి కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఇంకనూ ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# పేటలో ఘనంగా రామానుజన్ జయంతి

**సూళ్లూరుపేటరూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేటకు చెందిన ఆచార్య




భరద్వాజ సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం పట్టణ పరిధిలోని వున్నారు పోలూరు లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఇందు లో భాగంగా గణిత ఉపాధ్యాయులు నళ్ళత్తూరు దామోదరం, పవన్ కుమార్, గ ణి త శాస్త్రంలో పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహు మతులు అందించారు. ప్రథమ స్థానం పొందిన 9వ తరగతి విదార్థిని నాప మహా లక్ష్మి కి 3. 116 రూ ద్వితీయ స్థానం పొందిన 10 వ తరగతి చదువుతున్న మాచర్ల డిల్లి ముని కుమార్, కి 2. 116 రూ. తృతీయ స్థానం కొండా యువ శహర్ కి. 1. 116 రూ అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు. తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# భూసార పరీక్షల ఆధారంగా పంటను సాగు చేయాలి






### భూసార పరీక్షలు చేసి ఎరువుల వాడకంతో నేలకు ఆరోగ్యం

**యర్రావారి పాలెం, మేజర్‌న్యూస్:** రైతులు భూసార పరీక్షలు చేసి వ్యవసాయ పంటలను సాగు చేయాలని జిల్లా వ్యవసాయ సహాయ సంచాలకులు సౌభాగ్యలక్ష్మీ కోరారు. తిరుపతి డివిజన్ యర్రావారి పాలెం మండలంలో తిరుపతి జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో భూసార పరీక్ష ఫలితాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూసార పరీక్షల ఆధారంగా విలువలను వాడటం వలన నేల ఆరోగ్యంగా ఉంటుందన్నారు. అలాగే భూసార పరీక్షల ఆధారంగా ఎరువులను వాడి పంట సాగుకు అయ్యే ఖర్చును కూడా రైతులు తగ్గించుకోవచ్చని సూచించారు. తద్వారా సాగు చేసిన వ్యవసాయ పంటలను తినడం వలన ఆహార భద్రతను కలిగించ




వచ్చని తెలిపారు. అలాగే తిరుపతి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు మనోహర్ బాబు మాట్లాడుతూ ప్రతి రైతు తప్పని సరిగా భూసార పరీక్షలు చేసుకోవాలని కోరారు. భూసార పరీక్షల అనంతరం ఎరువులను వాడటం వలన పర్యావరణానికి మేలు చేయవచ్చన్నారు. ఖరీఫ్ 2025 లో రైతులు తమ పొలాల్లోని మట్టిని రైతు సేవా కేంద్రాల ద్వారా భూసార పరీక్షకు పంపిన వారికి భూసార పరీక్షల ఫలితాలను అందించడం జరుగుతుందన్నారు. భూసార పరీక్షల కార్డులను తీసుకొని వాటి ఆధారంగానే ఎరువులను వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో యర్రావారి పాలెం మండల వ్యవసాయ అధికారిని ప్రపూర్ణ రెడ్డి, ఏఈ ఓ. నళిని, మండల రైతు సేవా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# చెరువు కట్టను చదును చేశారని కలెక్టర్‌కు ఫిర్యాదు

**రొంపిచెర్ల-మేజర్‌న్యూస్:** చెరువు కట్టను చదును చేశారని ఆయకట్టు రైతు చంద్రమౌళి రెడ్డి జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు దారుడు కథనం మేరకు విరాలు ఇలా ఉన్నాయి. బొమ్మయ్యగారి పల్లి గ్రామపంచాయతీ, బాట గంగమ్మ గుడి కి ఎదురుగా ఉన్న కర్రె బోయిన చెరువు కట్ట ఆక్రమణకు గురైందన్నారు. ఆ చెరువుపై ఆధారపడి వ్యవసాయ పంటలు సాగు చేసుకుంటున్నామని అన్నారు. అయితే బొమ్మయ్యగారి పల్లి పంచాయతీ, రెడ్డివారిపల్లె కు చెందిన కొందరు చెరువు కట్టను చదును చేసి అక్రమ నిర్మాణాలను చేపట్టుతున్నారని అన్నారు. బొమ్మయ్య గారి పల్లి గ్రామపంచాయతీ లోని కంభం వారికుంట , వెంకటమ్మ కుంట, కంసలవాని కుంట, నాగయ్య కుంటల నుండి వర్షపు నీరు కర్రె బోయిన చెరువుకు వస్తాయన్నారు. చెరువు కట్టను చదును చేయడంతో ఇకపై వర్షాలు కురిసి చెరువుకు నీరు వస్తే చెరువు నీరు అంతా తమ వ్యవసాయ పొలాల పైనే ఉంటాయని వాపోయారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ఆక్రమణలు తొలగించి చెరువు కట్టను మరమ్మతులు చేయాలని కోరారు. దీంతో స్పందించిన జిల్లా కలెక్టర్ రొంపిచెర్ల తహసీల్దార్ తో మాట్లాడారు. చెరువు కట్ట ఆక్రమణలను తొలగించాలని ఆదేశించారు.





# ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**ఎస్ఆర్ పురం మేజర్‌న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం పుల్లూరు చర్చి లో ముందస్తు క్రిస్మస్ వేడుకలకు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ గంగాధర్ నెల్లూరు ఎమ్మెల్యే విఎం థామస్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ యేసు క్రీస్తు ప్రభువు లోక రక్షకుడిగా జన్మించారని ఆయన జనన సందేశమే లోకానికి మహా సంతోషమైనదని అన్నారు అనంతరం ప్రజలకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతూ నియోజకవర్గంలోని పాస్టర్లకి క్రిస్మస్ కానుకలు అక్కడ విచ్చేసిన పేదవారికి చీరలు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడు చర్చి పాస్టర్ యేసు నాదన్ మండల ప్రధాన కార్యదర్శి వెంకటాచలం పుల్లూరు సర్పంచ్ భవ్య పవన్ టిడిపి జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి కుమార్ జనసేన మండల పార్టీ అధ్యక్షుడు చిరంజీవి జనసేన ఉపాధ్యక్షుడు చార్లెస్ మాజీ సర్పంచ్ కుప్పయ్య టిడిపి నాయకులు పాల్గొన్నారు.

